ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మేడ్చల్
మంగళవారం 22 ఆగస్టు 2017 | 20



మహేందర్ గారు బాగున్నారా?

- ఉప రాష్ట్రపతి ఆప్యాయంగా పలకరింపు
- ఎయిర్‌పోర్టులో వెంకయ్యనాయుడుకి ఘన స్వాగతం

వివరాలు 19 లో..





కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న సుభాష్

పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుభాష్ 3

మరుగుదొడ్లపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ ఎంవీ రెడ్డి 7

దేవరయాంజాల్ కార్యదర్శి సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ 7


దవాఖానాల కొరత

- జిల్లాలో రోజురోజుకు రెట్టింపవుతున్న జనాభా
- ఒకప్పటి పల్లెలు.. నేడు పట్టణాలు
- ఒక్కో గ్రామ పంచాయతీలో 20 వేల నుంచి 50 వేల వరకు జనాభా
- ప్రజలకు తగ్గట్టుగా పీహెచ్‌సీలు కరువు
- ప్రస్తుతం జిల్లాలో 18 పీహెచ్‌సీలు, కొత్తగా 17 యూపీహెచ్‌సీలు మంజూరు
- మరో 35 వరకు కావాలని వైద్యశాఖ ప్రతిపాదనలు
- జడ్పీలోనూ తీర్మానం చేయాలని కోరిన డీఎంహెచ్‌వో



జిల్లాలో సర్కారు దవాఖానాల కొరత ప్రజలను పీడిస్తోంది. నగర శివారు ప్రాంతం కావడంతో శరవేగంగా విస్తరిస్తోంది. జనాభా రెట్టింపవుతోంది. ఒకప్పటి పల్లెలు నేడు పట్టణాలుగా మారాయి. ఒక్కో పంచాయతీలో 20 వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంది. ప్రభుత్వం ఇటీవల అమ్మఒడి పథకం కింద కేసీఆర్ కిట్లు ఇస్తుండడంతో వాటివైపే మొగ్గు చూపుతున్నారు. జనాభాకు సరిపడా ప్రభుత్వ ఆసుపత్రులు లేకపోవడంతో రోగులు నానా ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో 18 పీహెచ్‌సీలు ఉన్నాయి. కొత్తగా 18 యూపీహెచ్‌సీలు మంజూరయ్యాయి. మరో 35 పీహెచ్‌సీలు ఏర్పాటు చేయాలని వైద్యశాఖ ప్రతిపాదనలు పంపింది.

వార్త 7లో...



అక్రమ నిర్మాణాల కూల్చివేత

3

అడుగడుగునా అధికారులపై ప్రశ్నల వర్షం
ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేవరకూ ఏం చేశారంటూ నిలదీత



చౌదరిగూడలో భవనాన్ని కూలుస్తున్న సిబ్బంది



'డబుల్ లైన్'తో కష్టాలకు చెక్

- మెరుగుపడనున్న రైలు ప్రయాణం 2

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

- జిల్లాలో 14 చెరువుల్లో నిమజ్జనం
- జలాశయాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి

వార్త 7లో



ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

బాలికలపై పెచ్చుమీరుతున్న అత్యాచారాలు

● ఎవరినీ గుడ్డిగా నమ్మొద్దు
● జాగ్రత్తగా ఉండాలి
● తెలిసిన వ్యక్తులే అత్యాచారానికి పాల్పడుతున్నారు
● గత నెలలో జిల్లాలో 14 అత్యాచార కేసులు నమోదు
● మీ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి
● దేవేందర్, రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ అధికారి



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : రోజురోజుకు బాలికలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. తెలిసిన వ్యక్తులే ఈ అత్యాచారాలకు పాల్పడుతున్నారు. అధిక వయస్సు ఉన్నవారే ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్న ఘటనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆడుకుంటున్న బాలికలకు చాక్లెట్ ఇస్తానని, బొమ్మలు కొనిస్తానని ఇలా రకరకాల ఆశలు చూపి ఒంటరి ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగడుతున్నారు. ప్రతి నెలా రంగారెడ్డి జిల్లాలో పది నుంచి 15 కేసులు నమోదవుతున్నాయి. గత నెలలో 14 కేసులు నమోదయ్యాయి. మీ పిల్లలను ఒంటరిగా వదిలి వేయరాదు. ఎక్కడికీ ఒంటరిగా పంపించరాదు. ఇంట్లో పిల్లలు ఒంటరిగా ఉన్నప్పుడు తలుపులు వేసుకోవాలనే విషయంతో పాటు పలు జాగ్రత్తలు వివరించాలి. బాలికలను వదిలి తల్లిదండ్రులు బయటకు వెళ్లినా, బంధువుల ఇళ్లకు, ఫంక్షన్లకు వెళ్లినా పక్కింటి వారికి అప్పగించి వెళ్లరాదు. సాధ్యమైనంత మేరకు వెంట తీసుకుని వెళ్లడమే మంచిది. ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గమనించాలి. బాలికలను ట్యూషన్‌కు పంపించాలనుకునే తల్లిదండ్రులు ప్రధానంగా మహిళా టీచర్‌ను ఎంచుకోవాలి. తప్పని పరిస్థితుల్లో పురుష టీచర్‌ను ఎంపిక చేసుకుంటే... ట్యూషన్‌కు వెళ్లే సమయంలో వెంట వెళ్లాలి. తిరిగి ఇంటికి వచ్చే వరకు ఓ కంట కనిపెట్టాలి. పిల్లలు స్కూలుకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సమయాన్ని ఖచ్చితంగా చూసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం జరిగినా అప్రమత్తం కావాలి. నేడు సోషల్ మీడియా ప్రభావం పెరిగి పోయింది. మీ పిల్లలకు స్మార్ట్ ఫోన్లు కొనివ్వొద్దు. ఒకవేళ కొనిచ్చినా ఇంటర్నెట్ సౌకర్యం లేకుండా జాగ్రత్తపడాలి. అన్‌లిమిటెడ్ నెట్ అందుబాటులోకి రావటంతో పిల్లలు పాడైపోతున్నారు. కొంతమంది పిల్లలు అశ్లీల చిత్రాలకు ఆకర్షితులై చెడు మార్గాలు అనుసరిస్తున్నారు. సోషల్ మీడియాలోని అశ్లీలాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు నమోదైన అత్యాచార కేసుల్లో బాలికలవే ఎక్కువగా ఉన్నాయి. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం చట్టాన్ని రూపొందించి, ఈ చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాలు, ఘోరాలు కూడా తగ్గేందుకు అవకాశముంది. చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవటం నేరం. బడీడు పిల్లలంతా బడిలోనే ఉండాలి. 14 ఏళ్లలోపు పిల్లలచే ఎలాంటి పనిచేయించినా చట్టరీత్యా నేరం.

డబుల్ లైన నిర్మాణంతో తీరనున్న కష్టాలు

● మెరుగుపడనున్న రైలు ప్రయాణం

వర్తమానం

మేడ్చల్ : మేడ్చల్ జిల్లా ప్రజలు నగరానికి వెళ్లేందుకు రైలు ప్రయాణం మరింత సులభతరం కానుంది. నిజాం కాలంలో నిర్మించిన సికింద్రాబాద్-నాందేడ్ రైల్వే మార్గం వయా మేడ్చల్ మీదుగా నిర్మించిన సింగిల్ రైల్వే మార్గాన్ని ప్రస్తుతం డబుల్ రైల్వే లైనుగా ఆధునీకరిస్తున్నారు. దీనితో మేడ్చల్ ప్రజలకు నగరానికి వెళ్లేందుకు రైల్వే ప్రయాణం మరింతగా మెరుగుపడనుంది. ప్రస్తుతం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ నుంచి బొల్లారం వరకు డబుల్ లైనుతో పాటు ఎలక్ట్రికల్ లైను కూడా ఉండటంతో అక్కడి వరకు లోకల్, ఎంఎంటీఎస్‌తో పాటు అన్ని రైళ్లు వేగవంతంగా నడుస్తున్నాయి. బొల్లారం నుంచి మేడ్చల్ వరకు సింగల్ లైను మాత్రమే ఉండటంతో డీజిల్‌తో రైళ్లు నడిపిస్తున్నారు. క్రాసింగ్‌లు కూడా ఎక్కువ కావడంతో మేడ్చల్ నుంచి సికింద్రాబాద్‌కు 27 కిలోమీటర్ల దూరం ఉండగా, రైలు ప్రయాణం గంటన్నర పైగా పడుతోంది. దీంతో మేడ్చల్ ప్రజలు నగరానికి వెళ్లేందుకు రైలు ప్రయాణం చేయడానికి ఎక్కువగా మొగ్గు చూపడం లేదు. ప్రతి రోజు క్రమం తప్పకుండా పాల వ్యాపారులతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు మాత్రమే వెళ్తున్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ వరకు రెండో దశ కింద నిధులు మంజూరు చేయడంతో ప్రస్తుతం పనులు చురుకుగా సాగుతున్నాయి. బొల్లారం నుంచి మేడ్చల్ వరకు డబుల్‌లైన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. మండల పరిధిలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి, గౌడవెల్లి రైల్వేస్టేషన్ల వద్ద, అయోధ్య, మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి గేట్ల వద్ద నూతన గదులు నిర్మించారు. విద్యుదీకరణ కోసం ట్రాక్‌కు ఇరువైపులా స్తంభాలు ఏర్పాటు చేసి తీగలు లాగే పనులు నడుస్తున్నాయి. డబుల్ లైన్, ఎలక్ట్రిక్ పనులు పూర్తయితే నగరానికి వెళ్లేందుకు ప్రయాణ సమయం తగ్గుతుంది. మేడ్చల్ నుంచి సికింద్రాబాద్‌కు రైల్వే రూట్ దూరం 27 కిలోమీటర్లు. మేడ్చల్ నుంచి బొల్లారం వరకు రైల్వేలైను సింగిల్‌లైన్, విద్యుత్ లైన్ కాకపోవడంతో ప్రయాణ సమయం గంటకు పైగా పడుతోంది. మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్, లోకల్ రైళ్లు, నాందేడ్, నిజామాబాద్, షిర్డీ, అజంతా వంటి ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. దీనితో క్రాసింగ్‌ల కోసం లోకల్ రైళ్లను నిలిపివేస్తుండటంతో ప్రయాణ సమయం ఎక్కువ అవుతున్నది. డబుల్ లైన్ పనులు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గనుండడంతో మేడ్చల్ ప్రజలు రైలు ద్వారా నగరానికి వెళ్లేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉంది. ఇటీవల మేడ్చల్ జాతీయ రహదారిపై విపరీతమైన ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొంటున్నాయి. గతంలో నగరం నుంచి మేడ్చల్‌కు వచ్చేందుకు బోయిన్‌పల్లి దాటితే చాలు ప్రయాణం సులువుగా ఉండేది. పావుగంటలో మేడ్చల్‌కు చేరుకునేవారు. ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌తో బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్‌కు రావాలంటే అడుగడుగునా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ క్రమంలో పట్టణ ప్రజలు రైల్వే ప్రయాణంవైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. డబుల్ లైను పూర్తయి నగరానికి వెళ్లేందుకు విస్తృతంగా రైలు సౌకర్యం ఉంటే పట్టణ ప్రజలు ఎక్కువగా రైలు ప్రయాణం వైపు మొగ్గు చూపుతారు.



గుండ్లపోచంపల్లి, గౌడవెల్లి గ్రామాల వద్ద చురుకుగా నడుస్తున్న డబుల్ లైను పనులు



మేడ్చల్ రైల్వే స్టేషన్ వద్ద చురుకుగా సాగుతున్న ప్లైఓవర్ బ్రిడ్జి పనులు



రైల్వే లైను పక్కన నిర్వహిస్తున్న డ్రైనేజీ పనులు

డబుల్ లైన్ నిర్మాణం పూర్తయితే సౌకర్యవంతంగా ఉంటుంది



డబుల్ లైను నిర్మాణం పూర్తయితే మేడ్చల్ నుంచి నగరానికి వెళ్లేందుకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయి. ట్రాఫిక్‌తో సంబంధం లేకుండా నేరుగా నగరానికి చేరుకోవచ్చు. మేడ్చల్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం కూడా ఉంటుంది.

-శైలేందర్, మేడ్చల్

అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి



మేడ్చల్ రైల్వేలైను డబుల్ లైను చేయడంతో పాటు మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి. మేడ్చల్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. వారు రాకపోకలు సాగించాలంటే సికింద్రాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. మేడ్చల్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేవిధంగా కృషి చేయాలి.

-విష్ణుచారి, మేడ్చల్

దేవుళ్లకు అరటి, కొబ్బరి ఎందుకు సమర్పిస్తారు?

పెద్దేముల్ : అరటి, కొబ్బరి కాయలు మాత్రమే దేవుళ్లకు సమర్పిస్తారు. ఎన్ని ఫలాలు ఉన్నా భగవంతునికి సమర్పించడానికి అరటి, కొబ్బరికాయలకే ప్రాధాన్యం. ఎందుకంటే వాటికి పూర్ణ ఫలాలు అనే పేరుంది. దీనికి కారణం ఉంది. సృష్టిలో అన్ని ఫలాలను మనం ఆరగించి, వాటిలోని విత్తనాలను నోటి నుంచి తీసేస్తాం. దాని వల్ల ఆ విత్తనాలు ఎంగిలి పడతాయి. కొన్ని పండ్లను పక్షులు తిని, వాటి విత్తనాలను విసర్జిస్తాయి. అవి మొలకెత్తి పుష్పించి ఫలిస్తాయి. అది అంత శ్రేష్టం కాదు. అరటి, కొబ్బరి చెట్లు విషయంలో అలా జరగదు. మహా పతివ్రత సావిత్రిదేవి శాపవశాత్తు భూలోకంలో అరటిచెట్టుగా జన్మించిందని అంటారు. అరటి చెట్లు విత్తనాల ద్వారా కాకుండా పిలకల ద్వారా మొలిచి పండ్లను ఇస్తాయి. కొబ్బరి చెట్టు విత్తనం కలిగిన చెట్టే అయినా, దానికి ఎంగిలి దోషం అంటదు. అందుకే అరటిపండ్లు, కొబ్బరికాయలు పూర్ణ ఫలాలయ్యాయి. అందువల్ల దేవుళ్లను కొలిచేటప్పుడు అరటిపండ్లతో నైవేద్యం తప్పక ఇస్తారు.





వరదరాజు జోషి, అర్చకుడు

ఏకీకృత సర్వీసు రూల్స్‌ను అమలు చేయాలి

● వేణుగోపాల్, టీఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, వికారాబాద్ జిల్లా

ఉద్యోగపర్వం



కొడంగల్: ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు కోసం రెండు దశాబ్దాలుగా పోరాటం కొనసాగిస్తున్నా అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. ఏకీకృత సర్వీసు రూల్స్‌లో భాగంగా పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చేందుకు జూన్ చివరి వారంలో రాష్ట్రపతి ఆమోదం తెలిపినా ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమౌతోంది. ఏకీకృత సర్వీసు రూల్స్ అమలుతో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న డీఈవోలు, డిప్యూటీ డీఈవోలు, జూనియర్ అధ్యాపకులు, మండల విద్యాధికారుల పోస్టులు భర్తీ అయ్యే అవకాశం ఉంటుంది. దీంతో పాఠశాలల పర్యవేక్షణతో విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు దోహదపడుతుంది. ప్రస్తుతం ఇన్‌చార్జిల పాలనతో పాఠశాలల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి విద్యాభివృద్ధి కుంటుపడే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో ప్రతి నెల పదోన్నతులు కల్పించినా, రాష్ట్రం ఏర్పడి 3 సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి పదోన్నతులను చేపట్టకపోవడం ఉపాధ్యాయులకు తీరని అన్యాయానికి గురి చేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలి.

చౌదరిగూడలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

● అడుగడుగునా అధికారులపై ప్రశ్నల వర్షం
● ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేదాకా ఏమి చేశారంటూ నిలదీత

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండలంలోని చౌదరిగూడ పంచాయతీలోని అసైన్డ్ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాలను సోమవారం పంచాయతీ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు కూల్చి వేశారు. ఉదయం 8 గంటలకే రెవెన్యూ, పంచాయతీల అధికారులు ఎక్స్‌కవేటర్లతో కూల్చివేతలకు వచ్చారు. సర్వే నెంబర్ 867లో దాదాపు 7 ఎకరాల స్థలంలో నిర్మించిన లేఅవుట్‌లో దాదాపు యాభైకి పైగా ఇళ్లు నిర్మించారు. కొంతకాలంగా నిర్మాణాలపై తీవ్ర ఆందోళనలు జరిగిన విషయం తెలిసిందే. అఖిలపక్షం ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు చేపట్టడంతో పాటు జిల్లా కలెక్టర్ నుంచి మండల స్థాయి అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు సైతం చేశారు. ఇటీవల ఈ సర్వేనెంబర్‌తో పాటు వెంకటాద్రి కాలనీల రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం నిలిపివేసింది. ముఖ్యంగా సర్వే నెంబర్ 867లోని ఇళ్ల నిర్మాణాలపై జిల్లా యంత్రాంగం స్పందించి నిర్మాణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆదేశించారు. అయినప్పటికి నిర్మాణాలు కొనసాగుతున్నాయని పంచాయతీ కార్యదర్శి పోలీసులను సైతం ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ నెల 18న జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ పథకాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఘట్‌కేసర్ మండలంలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయని, చోద్యం చూసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన విషయం తెలిసిందే. దీంతో స్పందించిన అధికారులు సోమవారం ఉదయమే కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. రెండు ఎక్స్‌కవేటర్లు, పంచాయతీ సిబ్బంది కలిసి కూల్చివేతలకు దిగారు. దీంతో ఆగ్రహించిన ఇళ్ల బాధితులు తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ సునందపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు రెండు సంవత్సరాల నుంచి లేఅవుట్ పనులు జరుగుతున్నాయని, సంవత్సరాల కాలంగా ఇళ్లు నిర్మిస్తుంటే ఎమి చేస్తున్నారని నిలదీశారు. ఈ వ్యవహారంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు అందినకాడికి దోచుకు తిని మాకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. లేఅవుట్ జరుగుతున్న సమయంలోనే చర్యలకు ఉపక్రమిస్తే ఇంతమంది మోసపోయేవాళ్లం కామని కన్నీరుమున్నీరుగా విలపించారు. మహిళలు కూల్చివేతలు చేపట్టకుండా ఎక్స్‌కవేటర్లకు అడ్డంగా వెళ్లడం కనిపించింది. లక్షలాది రూపాయలు అప్పు చేసి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేస్తుంటే తమకు దిక్కెవరని, తమ సొమ్ము తిన్నవారు నాశనం అయిపోతారని శాపనార్థాలు పెట్టడం కనిపించింది. ఈ సందర్భంగా తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ సునంద మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 867లో భూ బదలాయింపు జరుకపోవడంతో పాటు ఎల్ఆర్ఎస్ లేకుండా కూల్చివేతలు చేపట్టామని తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



తహసీల్దారును ప్రశ్నిస్తున్న బాధితులు

మరెన్నో అక్రమ నిర్మాణాలు: మండలంలోని చౌదరిగూడలో గల అసైన్డ్ భూమిలో కూల్చివేసిన అధికారులు అనేక అక్రమ నిర్మాణాలను పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. మండల కేంద్రమైన ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సినగర్, పోచారం, అన్నోజిగూడ, నారపల్లి, కాచవానిసింగారం, కొర్రెముల, ఘణాపూర్ పంచాయతీలలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడం ఫిర్యాదులు వచ్చినప్పుడు ఒకటికి రెండు ఇటుకలు పడగొట్టి కూల్చివేతలు చేపట్టామని చెప్పడం తప్ప పూర్తి స్థాయిలో కూల్చివేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, ఆర్ఐ కృష్ణ చైతన్య వీఆర్ఓ నర్సింహ్మారెడ్డి, కీసర, శామీర్‌పేట్ మండలాల పంచాయతీ అధికారులతో పాటు మండల రెవెన్యూ అధికారులు, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన పెంటయ్య

కీసర : వ్యక్తి అదృశ్యమైన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి భోగారం గ్రామానికి చెందిన మునిగొండ పెంటయ్య కొంతకాలంగా ఎలాంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. కాగా ఈ నెల 1వ తేదిన ఉద్యోగం వెతుక్కోడానికి అని తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువుల వద్ద, పలు కంపెనీల వద్ద ఎంత వెతికినా ఫలితం లేకపోయేసరికి సోమవారం పెంటయ్య కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేందర్ గౌడ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఘట్‌కేసర్: ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. సిఐ ప్రకాష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసుస్టేషన్ పరిధిలోని బొక్కొనిగూడ గ్రామానికి చెందిన కట్ట యాదిరెడ్డి (45) తన హోండా యాక్టివాపై ఘట్‌కేసర్‌కు వెళుతుండగా ఎన్ఎఫ్‌సినగర్ చౌరస్తా వద్ద ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి యాదిరెడ్డి వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో యాదిరెడ్డికి తీవ్రగాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన యాదిరెడ్డిని చికిత్స నిమిత్తం నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

అల్యూమినియం కేబుల్ చోరీ

ఘట్‌కేసర్: అల్యూమినియం వైర్ చోరీకి గురైంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసుస్టేషన్ పరిధిలోని యంనంపేట్ నుంచి సంస్కృతి టౌన్‌షిప్ వరకు నూతనంగా 220 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకుగాను 200 కిలోల అల్యూమినియం వైరును యంనంపేట్ సమీపంలో ప్లాట్ నెంబర్ 11 వద్ద ఈ నెల 19న భద్రపరిచారు. సోమవారం వెళ్ళిచూడగా వైర్ కనిపించలేదు. దీంతో దొంగతనం జరిగిందని గుర్తించి శిక్షణ ఇంజనీర్ బుక్యా అరుణ్‌కుమార్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

వీధి కుక్కల దాడిలో తొమ్మిది మేకల మృతి

ఘట్‌కేసర్ రూరల్: వీధి కుక్కల దాడిలో తొమ్మిది మేకలు మృతి చెందాయి. మండలంలోని అవుశాపూర్ గ్రామానికి చెందిన మల్లైకా బేగం మేకలు పెంచుతూ జీవనం సాగిస్తుంది. అదివారం రాత్రి యధావిధిగా మేకలను మందకు తీసుకొచ్చింది. దీంతో దాదాపు వీధికుక్కల గుంపు మేక మందపై దాడి చేసి దొరికిన వాటిని దొరికినట్లుగా కొరికి చంపేశాయి. అందులో తొమ్మిది మేకలు మృత్యువాత పడగా, మిగతా మేకలు పారిపోయాయి. గాయపడిన మేకలకు స్థానిక పశువైద్యులు చికిత్స చేశారు. మేకలనే నమ్ముకొని జీవిస్తున్న తనకు ఆదుకోవాలని మల్లైకా బేగంను ప్రభుత్వం కోరింది.

'ప్రజావాణి'లో ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

కీసర రూరల్ : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పరిష్కారం కాని పక్షంలో అర్జీదారునికి సరైన వివరణ ఇవ్వాలని సూచించారు. ప్రజావాణిలో పలు అంశాలపై మొత్తం 68 ఫిర్యాదులు వచ్చాయి.

144 మందికి వైద్య పరీక్షలు

శామీర్‌పేట రూరల్ : గ్రామ పంచాయతీ భవనంలో మ్యాక్స్‌క్యూర్ కార్పొరేట్ ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మాక్స్‌క్యూర్ ఆస్పత్రికి చెందిన గుండె స్పెషలిస్టు డాక్టర్ అశోక్‌కుమార్, జనరల్ మెడిసిన్ డాక్టర్ విష్ణు, ఇతర వైద్య సిబ్బంది 144 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్య పరీక్షలను చేసిన రోగుల్లో 8 మందికి గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వీరికి నగరంలోని సెక్రటేరియట్ సమీపంలో ఉన్న మాక్స్‌క్యూర్ కార్పొరేట్ ఆస్పత్రిలో ఉచితంగా గుండె ఆపరేషన్‌ను చేయనున్నట్లు వైద్యులు తెలిపారు.

'ప్రజాదర్బార్'లో నాలుగు ఫిర్యాదులు

మేడ్చల్ : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో నాలుగు ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అత్వెల్లిలో అక్రమ కట్టడం, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, ఎల్లంపేటలో గ్రామ పంచాయతీకి చెందిన భూమిలో కంపెనీ వారు ప్రహరీ నిర్మిస్తున్నారని, ఎల్లంపేటలో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని నాలుగు ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు.

పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైరి సుభాష్



కలెక్టరేట్‌కు ర్యాలీగా విచ్చేస్తున్న పంచాయతీ ఉద్యోగులు

కీసర రూరల్ : గ్రామ పంచాయతీల్లో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గ్రాంటు ద్వారా కనీస వేతనం చెల్లించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైరి సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఉద్యోగులు ఔటర్‌రింగ్ రోడ్డు నుంచి ర్యాలీగా విచ్చేసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ.. జిల్లాలో దాదాపు 42 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి పారిశుధ్యం పనులు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారని వెల్లడించారు. కార్యాలయ పనులు, ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు చేయడంటలో పంచాయతీలో బిల్‌కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సామునూరు శ్రీధర్‌వర్మ, ప్రధాన కార్యదర్శి కాసుగంటి శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యక్షులు కంఠకోయ శ్రీహరి, రసాల రమేష్, కీసర మండల అధ్యక్షుడు సతీష్, ఘట్‌కేసర్ గోపాల్, మేడ్చల్ మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సబిత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ నిర్మాణానికి భూసేకరణ

నేడు ప్రజాభిప్రాయ సేకరణ: కలెక్టర్

కీసర రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ కాలువల నిర్మాణానికి జిల్లాలో భూసేకరణకు నేడు శామీర్‌పేట మండలం తుర్కపల్లిలోని బాలాజీగార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట మండలాలకు కాలువల ద్వారా నీరు అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువుల్లో నీరు నింపడం జరుగుతుందని వివరించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు మేడ్చల్, శామీర్‌పేట మండలాల ప్రజలు హాజరై తమ అభిప్రాయాలను తెలపాల్సిందిగా సూచించారు. రెండవ విడతలో ఘట్‌కేసర్, కీసర మండలాల్లోని గ్రామాలకు సాగునీరు అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీంతో జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్‌కలెక్టర్ ధర్మారెడ్డి, డీఆర్వో సురేందర్‌రావు, ఆర్‌డీఓ హనుమంతరెడ్డి, డీపీఓ సురేష్‌మోహన్, డీఆర్‌డీఓ కౌటిల్య, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, గజ్వేల్ ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ అనంతరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



డీఆర్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న తెలంగాణ రెడ్డి సంఘం ఐక్య వేదిక నాయకులు

రెడ్డి సామాజిక వర్గంలోని పేదవారిని ఆదుకోవాలి

● తెలంగాణ రెడ్డి సంఘం ఐక్య వేదిక

కీసర రూరల్ : రెడ్డి సామాజిక వర్గంలోని పేదవారు వృద్ధి చెందేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక మేడ్చల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎ.రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రెడ్ల సంక్షేమం కొరకు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎ.రాంరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ యం.వి.రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. రెడ్డి సామాజిక వర్గంలోనూ 85శాతం పేదవారున్నారని, వారికి చట్టబద్దతతో కూడిన ప్రత్యేక నిధులతో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్ల నిధిని ఏర్పాటు కేటాయించాలని వినతి చేశారు. జిల్లాకొక గురుకులాన్ని ఏర్పాటు చేసి, విదేశీ విద్యానిధి పథకాన్ని రెడ్డి విద్యార్థులకు వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీసర గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు విజయ్‌రెడ్డి, నాయకులు హన్మంత్‌రెడ్డి, జె.నరేందర్‌రెడ్డి, సామ బాల్‌రెడ్డి, కె.లక్ష్మారెడ్డి, పి.రాంరెడ్డి, రాజిరెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

నేడు కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చ: తహసీల్దార్



శామీర్‌పేట రూరల్ : మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో మంగళవారం ఉదయం 11 గంటలకు కాళేశ్వరం సాగు నీటి ప్రాజెక్టు పై చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన శామీర్‌పేటలో విలేకరులతో మాట్లా డారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎంవీ రెడ్డి, జేసీ ధర్మారెడ్డి, ఆర్డీవో హనుమంతరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నీటి పారుదల శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు తప్పనిసరిగా రావాలని ఆయన పిలుపు నిచ్చారు.



మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న నగర మేయ్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్సీ మైనంపల్లి హనుమంతరావు జితేంద్రనాథ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. నిత్యం అభివృద్ధి పనులను నిర్వహించడంలో కీలక భూమికను పోషిస్తున్న వ్యక్తి ఒక్కసారిగా అనారోగ్యానికి గురికావడం బాధ కలిగించిందని మేయర్ పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్పీటీసీ నక్క ప్రభాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు. **- అల్వాల్**

ట్రాఫిక్ ఉల్లంఘనకు కళ్లెం

● అల్వాల్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు ● ఒక్కో పోలీస్‌స్టేషన్‌కు వంద కెమెరాలు ● పకడ్బందీగా నిబంధనల అమలు

అల్వాల్: నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ట్రాఫిక్ నిబంధనలను పకడ్బందీగా ఏర్పాటు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. నిబంధనలను ఉల్లఘించి వాహనాలు నడిపే వారిని అదుపులో పెట్టడానికి అడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అల్వాల్, శామీర్‌పేట, మేడ్చల్, పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక్కో పోలీస్‌స్టేషన్‌కు వంద సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే లా అండ్ ఆర్డర్ పరిష్కారం కోసం ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లలో సుమారుగా 200 వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా పటిష్ట చర్యలు చేపట్టడానికి మరో రెండొందల సీసీ కెమెరాల ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుట్టారు. వాటిలో మొదటి దశగా 160 సీసీ కెమెరాలు ఇప్పటికే ఏర్పాటు చేశారు. మరో 40 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ట్రాఫిక్‌పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులతో పాటు ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పరిరక్షించేందుకు అవసరమైన చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.



అల్వాల్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

ట్రాఫిక్ ఉల్లంఘనలకు కళ్లెం

ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా వాహనాలను నడిపే వారిని అదుపు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఉల్లంఘనుల భరతం పట్టేందుకు అడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆధునాతన సీసీ కెమెరాలను అమర్చారు. పేట్ బషీరాబాద్ ఏసీపీ శ్యామ్‌సుందర్‌రెడ్డి పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాములు సీసీ కెమెరాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దీంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నారు. హెల్మెట్, సీటు బెల్టు లేకుండా వాహనాలు నడిపే వారికి, సిగ్నల్ జంప్ చేసే వారికి, జీబ్రా లైన్ దాడి ముందుకు వస్తున్న వారికి ఆన్‌లైన్‌లో చలాన్లు విధించడమే కాకుండా పాయింట్ల పద్ధతిని అమలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే నేరుగా జైలుకు పంపే చట్టం తేవడంతో వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడడం లేదు. హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకోకుండానే డ్రైవింగ్ చేస్తున్నట్లు సీసీ కెమెరాల్లో నమోదయినా సంబంధిత వాహనదారుడికి ఆన్‌లైన్ ద్వారా చలాన్‌లను పంపిస్తున్నారు. దీనితో పాటూ పాయింట్లూ విధిస్తునారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకే..

ట్రాఫిక్ నిబంధనలను ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. సీసీ కెమెరాల సహాయంతో నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై పాయింట్లను విధిస్తున్నాం. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. ట్రాఫిక్ సమస్య కూడా అదుపులో ఉంటుంది. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా సురక్షితంగా ఇంటికి చేరొచ్చు.



- అల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాములు

ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాలు కూడా తగ్గుముఖం పడతాయి. అంతేకాకుండా ట్రాఫిక్ సమస్యలు కూడా ఉత్పన్నం కావు. నగరంలో రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతోంది. దీంతో సంబంధిత వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడంతో గంటలకొద్ది ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఈ నిబంధనల వల్ల చాలా వరకు పరిష్కారం అవుతాయి. ఇప్పటికే చాలా మంది వాహనదారులకు పాయింట్ల పద్ధతిన జరిమానాలు విధిస్తున్నారు. **కె.మల్లారెడ్డి, అల్వాల్**



సీసీ రోడ్డు పనుల ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి

వెంకటాపురం : మిషన్ భగీరథ పనుల కోసం రోడ్ల తవ్వకాలు, మరమత్తులు జరుగుతున్నాయని, ఇంటింటికి శుద్దినీరు పథకం పూర్తవగానే పూర్తి స్థాయిలో రోడ్లు నిర్మిస్తామని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ పరిదిలోని వెంకటాపురం డివిజన్ పరిధిలోని వెస్ట్‌వెంకటాపురంలో 5లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ సబితకిషోర్‌లతో కలసి ప్రారంభించారు. 70మీటర్ల పాటు నిర్మించే సీసీరోడ్డు పనులలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మునిసిపల్ అధికారులకు సూచించారు. గతంలోనే వెస్ట్ వెంకటాపురం కాలనీలో ఒక కొటి 30 లక్షలతో సీసీ రోడ్డు పనులు నిర్మించామని తెలిపారు. అయినప్పటికి కాలనీలలో మరికొన్ని సీసీ రోడ్లు వేయాల్సిన అవసరం ఉందని, మిషన్ భగీరథ పనులు వీలైనంత త్వరగా ముగించి శాశ్వత ప్రతిపాదిగిన రోడ్డు పనులు చేపడాతామని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఈఈ అనిల్‌రాజ్, డీఈ మహేశ్ స్థానిక వార్డు మెంబర్‌లు రఘునాథ్, శివ, ప్రేమ్,మల్లేశం, రాజేశ్‌గౌడ్, మీననాయుడు, నాయకులు పద్మవతి, లావణ్య, ఈ. పద్మవతి, లక్ష్మణ్, శివగౌడ్, సంజీవరావు, నర్సింహ, విజయ్, సామ్యుల్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పూర్వ వైభవానికి కృషి'

మల్కాజిగిరి : కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచిన మల్కాజిగిరిని తిరిగి సాధించుకుందామని ఆ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి నందికంటి శ్రీధర్ అన్నారు. ఇందుకు ప్రతి ఒక్క కార్యకర్త అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ నాయకుడు గుత్తి రాంచందర్‌ను ఉపాధ్యక్షునిగా మహ్మద్ అలీని నియమిస్తూ సర్కిల్ అధ్యక్షుడు జీడి శ్రీనివాస్ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నియామకపు పత్రాలను పార్టీ ఇన్‌చార్జి నందికంటి, సర్కిల్ అద్యక్షుడు జీడి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ అధ్యక్షుడు జీడి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు గాను అహర్నిషలు శ్రమిస్తున్నామని రాబోయే 2019 ఎన్నికల నాటికి మల్కాజిగిరిని తిరిగి కాంగ్రెస్ కంచుకోటగా మలుచుకుంటామని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీల అధ్యక్షులు ఆంథోని, వేణునాయుడు, పూర్ణచందర్ రావు, చిందం శ్రీనివాస్, గౌస్‌బాయి తోపాటు నాయకులు ఎస్‌సీసెల్ అధ్యక్షుడు సానాది శంకర్, కిష్టయ్య, వి. శ్రీనివాస్‌గౌడ్, ఎంఏ గఫూర్, కె. రాములు, శాలిని, ఆశ, దొంతిశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన సీపీఐ నేతలు

యాప్రాల్ : హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద ఆందోళనకు అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమంలో పాల్గొనేందుకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల మల్లేష్, నాయకులు సాయిలుగౌడ్, కృష్ణమూర్తి తదితరులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బాల మల్లేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్దతిలో చేస్తున్న పోరాటాలను అణచివేయాలని ప్రయత్నించడం అప్రజాస్వామిక చర్య అన్నారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

అల్వాల్: భర్తపై అనుమానం పెరగడంతో ఆ భార్య నిలదీసింది. దీంతో ఇద్దరి మధ్యన గత మూడు రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. మనస్థాపానికి గురైన ఆ భార్య సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నాగర్ కర్నూల్‌ప్రాంతానికి చెందిన జ్యోతి (21) భర్త గురువయ్యలు భార్యభర్తలు. గురువయ్య ట్రావెల్స్‌లో కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గురువయ్య మూడు రోజులకోసారి కూడా ఇంటికి వచ్చేవాడు కాదు. దీంతో జ్యోతి మనస్థాపానికి గురై సోమవారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

ఐటీఐ అడ్మిషన్లు 23 వరకు పొడిగింపు

అల్వాల్: ఐటీఐ అడ్మిషన్లు మొదటి విడత రెండో రౌండ్‌కు సంబంధించిన రిపోర్టును ఈనెల 23 వరకు పొడిగించడం జరిగిందని అల్వాల్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో 21 వరకు ఉన్న గడువును 23 వరకు పెంచడంతో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో కూడా 23 వరకు రిపోర్టు ఇవ్వడానికి అవకాశం ఉంది.



మౌలాలి డివిజన్ కేసీఆర్ బస్తీలో నెలకొన్న సీసీ రోడ్డు, డ్రైనేజీ సమస్యలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి శ్రీనివాస్‌గౌడ్‌ను కాలనీ వాసులు కలిపి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పింటు,అబ్దుల్ వహిద్, సాయికుమార్, రాజేష్ పాల్గొన్నారు. **-- మౌలాలి**

'గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి'



మాట్లాడుతున్న డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్

మల్కాజిగిరి : వినాయక చవితి, బక్రీద్ పండుగలను సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా ఐకమత్యంగా కలిసి నిర్వహించుకుందామని మల్కాజిగిరి పోలీస్ డీఐ యాదయ్య స్పష్టం చేశారు. సోమవారం మల్కాజిగిరిలోని శ్రీదేవి పంక్షన్‌హాలులో వినాయక చవితి, బక్రిద్ పండుగల సందర్భంగా హిందూ, ముస్లింలతో కలిసి శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా సామరస్య వాతావరణంలో పండుగలను కలిసి మెలిసి నిర్వహించుకుందామన్నారు. ఇందుక పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. వినాయక చవితి సందర్భంగా నిర్వాహకులు సైతం మండపాలను ప్రజలకు ఇబ్బందికల్పించే రీతిలో వేయరాదని, మండపాల వద్ద ఎల్లప్పుడూ నిర్వాహకులు ఓ ప్రతినిధిని ఉంచాలని కోరారు. ప్రతి సెక్టార్‌లో ఇద్దరు కానిస్టేబుళ్లతో పాటు తమ ఎస్సైలు సైతం నిరంతరం నిఘా ఉంటారని నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్‌చేస్తే వారి సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావులు మాట్లాడుతూ తమతమ డివిజన్‌లలో వినాయక మండపాలకు గాని బక్రీద్ పండుగ సందర్భంగా కాని పూర్తి సహకారం అందిస్తామని అందరం కలిసి మెలిసి పండుగలను నిర్వహించుకుందామని తెలిపారు. ఎస్‌ఐలు శంకరయ్య, జేమ్స్‌బాబు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, మన్మదకుమార్, లతో పాటు ఉత్సవకమిటీ నిర్వాహకులు, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి'



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ దివ్య

వికారాబాద్ అర్బన్ : ప్రజావాణిలో వచ్చే అక్షౌలను పెండింగ్‌లో ఉంచకుండా సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ జిల్లా అధికారులను ఆదేశజంచారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణీ కార్యక్రమాన్ని నిర్వహించి 105 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రెవెన్యూ అంశాలకు సంబంధించి కింది స్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిపొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అర్హతల మేరకు వారికి మంజూరీ చేయాలని సూచించారు. పెన్షన్‌కై దరఖాస్తు చేసుకున్న వారి అర్హత మేరకు పింఛన్ మంజూరీకై చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు సంబంధించిన పరికరాలను, పెన్షన్లను అందజేయాలని సంబంధిత శాఖ అధికారికి సూచించారు. సమస్యలతో వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, డీఆర్‌డీఏ పీడీ జాన్సన్, మహిళా శిశు సంక్షేమాధికారి జోత్స్న, డీసీఎ్ ఎఓ పద్మజ, డీపీఓ మాజీద్‌లతో పాటు వివిధ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

ఆలంపల్లి రోడ్డు వెడల్పులో భాగంగా స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ తెలిపారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ఆలంపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇండ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన 32 మంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, తహసీల్దార్ అప్పల నాయుడు, ఆర్‌అండ్‌బీ ఈఈ బి.కె.ప్రతాప్, టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి పాల్గొన్నారు.

జైదుపల్లి అటవీ ప్రాంతంలో హరితహారం

ధారూరు : ధారూరు మండల పరిధిలోని జైదుపల్లి గ్రామ సమీప అడవిలో సర్వే నెం.102లో ఉన్న ఖాళీ ప్రదేశంలో సోమవారం రాష్ట్ర అటవి శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్, ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్ సిద్దానంద్ కుక్కురేటి, జిల్లా కలెక్టర్ దివ్య, జిల్లా ఫారెస్ట్ అధికిరి శ్రీలక్ష్మి జైదుపల్లి, గోధుమగూడా సర్పంచ్‌లు సంతోష, స్వరూపలు కలిసి మొక్కలు నాటి నీళ్లు పోసారు. మొక్కలను అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలలో నాటించాలని జిల్లా వ్యాప్తంగా అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అటవి శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్ డీఎఫ్‌వో శ్రీలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ధారూరు ఫారెస్ట్ ఇన్‌చార్జ్ రేంజర్ ఎండీ.యూసుఫ్ పాషా, వికారాబాద్ సెక్షన్ ఆఫీసర్ తాజోద్దిన్,బీట్ ఆఫీసర్లు మోయినోద్దిన్, కృష్ణలు, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఎంపీడీవో సబిత, ఈవోపీఆర్డి మున్నయ్య, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తాం : ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్ అర్బన్ : ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఫిర్యాదుదారుల సమస్యల సత్వరం పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. వారికి సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఫిర్యాదులకు ఆసల్యం చేయకుండా సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లాలోని పోలీసులకు ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారులు ఎలాంటి భయాందోళనలు చెందకుండా సాఫీగా వచ్చి పిర్యాదుల దినోత్సవంలో ఫిర్యాదులు చేసుకోవాలని అర్జీదారులకు సూచించారు.

'పది'కి ప్రణాళికలు

● వందశాతం ఉత్తీర్ణతకు విద్యాశాఖ కసరత్తు
● విద్యార్థులకు తప్పనిసరిగా వారాంతపు పరీక్షలు
● వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



తాండూరు : పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలోనే తొందరపడటం కంటే ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుసుకొని వందశాతం ఉత్తీర్ణత రాబట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి విద్యార్థుల వివరాలు, వెనుకబడిన సబ్జెక్టు, ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల హాజరు శాతం వంటి వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులతో ఎప్పటికప్పుడు మండల విద్యాధికారులు సమీక్షలు జరుపుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా 10వ తరగతి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారంతపు పరీక్షల్లో విద్యార్థుల చదువు తీరుపై గ్రేడ్‌లుగా విభజించి వెనుకబడిన విద్యార్థి బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ఉపాధ్యాయుల బోధనతో పాటు డిజిటల్ క్లాసులు సునాయాసంగా అర్థమయ్యే విధంగా సిలబస్ బోధన జరుగుతుంది. పదో తరగతిలో ప్రతి పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకుని ప్రత్యేక తరగతులు పెట్టి బోధన చేయనున్నారు.

10వ తరగతిలో ఉపాధ్యాయుల కొరతను ఈసారి తీర్చారు. ఉపాధ్యాయులు లేనిచోట క్వాలిపై విద్యావలంటీర్లను నియమించి బోధనలు చేపట్టారు. పదవ తరగతికి సంబంధించి ఉపాధ్యాయులు సెలవుపై ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు ప్రెగ్నెన్సీ సెలవుపై వెళితే వారిస్థానంలో ఇతర పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిని బోధన నిమ్మితం సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే ప్రాథమిక స్థాయిలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు లేని కారణంగా బేసిక్ విద్య విద్యార్థులకు ఇంకడం లేదు. ముఖ్యంగా మ్యాథ్స్ సబ్జెక్టులోనే అధిక శాతం విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ప్రాథమిక విద్య సమయం నుంచి విద్యార్థులకు సరైన విద్యను అందిస్తే పదో తరగతిలో సునాయాసంగా ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉంది. తాండూరు మండలంలో 13 ఉన్నత పాఠశాలలు ఉండగా, తెలుగు, ఇంగ్లీష్ మీడియం 8, ఉర్దూ మీడియంలో 5 పాఠశాలలు ఉన్నాయి. ఉర్దూ మీడియంలో 6 ఫిజికల్ సైన్స్, టీచర్ పోస్టులకు గాను 1 రెగ్యూలర్ టీచర్ మాత్రమే ఉన్నారు. 5 మ్యాథ్స్ పోస్టులకు గాను రెగ్యూలర్ టీచర్లు లేకపోవడంతో ఈ సారి విద్యావలంటీర్లను నియమించి బోధన చేయిస్తున్నారు. 10 వరగతిలో సైన్స్ ల్యాబ్, లైబ్రెరీ మెటీరియల్స్ కొరత లేకుండా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక శిక్ష అభియాన్ ద్వారా ప్రతి పాఠశాలకు రూ.50వేల చొప్పున నిధులు కేటాయించారు. ఈ నిధులతో అవసరమైన ల్యాబ్, లైబ్రెరీ మెటీరియల్ కొనుగుళ్లు చేశారు. ఈ సారి పదో తరగతిలో తాండూరు మండలంలో 82శాతం, బషీరాబాద్ మండలంలో 85.62శాతం, యాలాల మండలంలో 81శాతం, పెద్దేముల్ మండలంలో 89.6శాతం ఉత్తీర్ణత వచ్చాయి. తాండూరు పట్టణంలో ప్రైవేటు పాఠశాలైన కృష్ణవేణి టాలెంట్‌లో నలుగురు విద్యారులు 10.10 గ్రేడ్ సాధించారు. పెద్దేముల్ మండలం మంబాపూర్, కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందూరులో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. యాలాల మండలం ప్రతిభ రెసిడెన్షియల్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సారి 10.10 గ్రేడ్ సాధించే లక్ష్యం, వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా ఎప్పటికప్పుడు సమీక్షించి విద్యార్థులను చదువుపై దృష్టి పెట్టే విధంగా చర్యలు చేపట్టారు.

త్వరలో.. డయాలసిస్ కేంద్రాలు

● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు
● తాండూరులో 10, వికారాబాద్‌లో 5 యూనిట్లు
● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) వికారాబాద్ జిల్లాలో డయాలసిస్ రోగులకు ఊరట లభించబోతోంది. జిల్లాకు మంజూరు చేసిన రెండు డయాలసిస్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో తాండూరు జిల్లా ప్రభుత్వాసుపత్రితో పాటు వికారాబాద్‌లోని ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం... డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించింది. డయాలసిస్ కేంద్రాలు నిర్వహణ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొనసాగనున్నాయి. డయాలసిస్ కేంద్రాల్లో రక్తశుద్ధి పరికరాల ఏర్పాటు, ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకుల నియామకం వరకు నిర్వాహకులే బాధ్యత వహించనున్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయనున్న ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వైద్యుడిని వారికి సహాయంగా నియమించనున్నారు. ఒక్కో రోగికి డయాలసిస్ చేసినందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధుల నుంచి రూ.1,375 చెల్లించనుంది.

అందుబాటులో లేక ఇబ్బందులు...

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి జిల్లాలో సరైన చికిత్స అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సైతం డయాలసిస్ సదుపాయం లేకపోవడంతో జిల్లా ప్రజలు రాష్ట్ర రాజధానికి పరుగులు తీయాల్సి వస్తోంది. హైదరాబాద్‌కు చేరుకోవాలంటే రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులు గంటల తరబడి ప్రయాణం చేయకూడదు. అలా చేస్తే ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంటుంది. వ్యాధిగ్రస్తులకు వారానికి ఒక సారి డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. కృత్రిమ రక్తశుద్ధి చేయించుకునేందుకు బాధితులు వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు విశ్రాంతి చాలా అవసరం. ఎటూ కదలకుండా జాగ్రత్తగా ఉండాలి. అయితే డయాలసిస్ చేయించుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి రావడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 40 ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏరాటు చేయాలని నిర్ణయించింది. కిడ్నీ వ్యాధులతో బాధ పడుతున్న రోగుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది.

పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు..

జిల్లాలో కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యాధి గురించి తెలియక... సకాలంలో సరైన చికిత్స పొందలేక వ్యాధి ముదిరి ప్రాణాలు కోల్పోతున్నారు. డయాలసిస్ చికిత్స అందుబాటులో లేక కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రెండు డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేసింది.

డయాలసిస్ కోసం ప్రత్యేక వైద్య నిపుణులు...

డయాలసిస్ కేంద్రాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసేందుకు ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకులు, సిబ్బందిని నియమిస్తారు. డయాలసిస్ చికిత్స చేసేందుకు కార్డియాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, యూరిలజిస్టల సేవలు ఎంతో అవసరం. జిల్లాలో ఎక్కడ కూడా డయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు హైదరాబాద్ వెళ్లకతప్పడం లేదు. మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్న వారిలో 20 శాతం వరకు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. రోజూ తీసుకునే ఆహారం, అలవాట్ల ప్రభావం, ఇతర రోగాల నియంత్రణకు వాడే మందుల ప్రభావం కిడ్నీలపైన ఉంటోంది. ఫలితంగా ఎంతో మంది కిడ్నీ సంబంధమైన వ్యాధులకు లోనవుతున్నారు. అయితే రోగం ముదిరి సమస్య తీవ్రమైన తరువాత గానీ వారు తాము కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నామనే విషయం తెలుసుకోలేకపోతున్నారు. వ్యాధి తీవ్ర ఆధారంగా డయాలసిస్ ఎన్ని రోజులకు ఒకసారి నిర్వహించాలనేది వైద్య నిపుణులు నిర్ణయిస్తారు. కిడ్నీల్లోని రక్తం శుద్ధి చేసి తిరిగి పంపింగ్ చేసి తిరిగి యథాస్థితికి తీసుకు వచ్చే ప్రక్రియనే డయాలసిస్. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒకసారి డయాలసిస్ చేసుకుంటే రూ. 3 వేల నుంచి రూ. 8 వేల వరకు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. రవాణా ఛార్జీలు, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.

నెల రోజుల్లోగా అందుబాటులోకి ....

జిల్లాకు మంజూరు చేసిన డయాలసిస్ కేంద్రాలను వచ్చేనెలలోగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వికారాబాద్‌లో 5, తాండూరులో 10 యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేసేందుకు ఉపయోగించే డయలైజర్‌ను మూడు, నాలుగు సార్లు ఉపయోగిస్తుంటారు. ఒకే డయలైజర్‌ను ఎక్కువ మందికి వినియోగించడం వల్ల దాని పనితనం తగ్గడమే కాకుండా రోగులకు ఇతర ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే డయాలసిస్ కేంద్రాల్లో సింగిల్ యూజ్ డయలైజర్‌ను వినియోగించేలా చర్యలు చేపట్టింది. ఈ విధానం వల్ల డయాలసిస్‌తోనే జీవిస్తున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. డయాలసిస్ విధానంలో దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ డయలైజర్ పద్ధతి అమల్లోకి తీసుకువచ్చింది.

'సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి'



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ దివ్య

వికారాబాద్ అర్బన్ : ప్రజావాణిలో వచ్చే అక్షౌలను పెండింగ్‌లో ఉంచకుండా సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ జిల్లా అధికారులను ఆదేశఇంచారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి 105 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రెవెన్యూ అంశాలకు సంబంధించి కింది స్థాయిలో అధికారులు ఎప్పటి కప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిపొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అర్హతల మేరకు వారికి మంజూరీ చేయాలని సూచించారు. పెన్షన్‌కై దరఖాస్తు చేసుకున్న వారి అర్హత మేరకు పింఛన్ మంజూరీకై చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు సంబంధించిన పరికరాలను, పెన్షన్లను అందజేయాలని సంబంధిత శాఖ అధికారికి సూచించారు. సమస్యలతో వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, డీఆర్‌డీఏ పీడీ జాన్సన్, మహిళా శిశు సంక్షేమాధికారి జోత్స్న, డీసీఎ్‌ఎఓ పద్మజ, డీపీఓ మాజీద్‌లతో పాటు వివిధ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

ఆలంపల్లి రోడ్డు వెడల్పులో భాగంగా స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ తెలిపారు. సోమవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ఆలంపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇండ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన 32 మంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, తహసీల్దార్ అప్పల నాయుడు, ఆర్‌అండ్‌బీ ఈఈ బి.కె.ప్రతాప్, టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి పాల్గొన్నారు.

జైదుపల్లి అటవీ ప్రాంతంలో హరితహారం

ధారూరు : ధారూరు మండల పరిధిలోని జైదుపల్లి గ్రామ సమీప అడవిలో సర్వే నెం.102లో ఉన్న ఖాళీ ప్రదేశంలో సోమవారం రాష్ట్ర అటవి శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్, ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్ సిద్దానంద్ కుక్కురేటి, జిల్లా కలెక్టర్ దివ్య, జిల్లా ఫారెస్ట్ అధికిరి శ్రీలక్ష్మి జైదుపల్లి, గోధుమగూడా సర్పంచ్‌లు సంతోష, స్వరూపలు కలిసి మొక్కలు నాటి నీళ్లు పోసారు. మొక్కలను అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలలో నాటించాలని జిల్లా వ్యాప్తంగా అటవి ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అటవి శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ దోబ్రియాల్ డీఎఫ్‌వో శ్రీలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ధారూరు ఫారెస్ట్ ఇన్‌చార్జ్ రేంజర్ ఎండీ.యూసుఫ్ పాషా, వికారాబాద్ సెక్షన్ ఆఫీసర్ తాజోద్దిన్,బీట్ ఆఫీసర్లు మోయినోద్దిన్, కృష్ణలు, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఎంపీడీవో సబిత, ఈవోపీఆర్డీ మున్నయ్య, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తాం : ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్ అర్బన్ : ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఫిర్యాదుదారుల సమస్యల సత్వరం పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. వారికి సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఫిర్యాదులకు ఆసల్యం చేయకుండా సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లాలోని పోలీసులకు ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారులు ఎలాంటి భయాందోళనలు చెందకుండా సాఫీగా వచ్చి పిర్యాదుల దినోత్సవంలో ఫిర్యాదులు చేసుకోవాలని అర్జీదారులకు సూచించారు.

'పది'కి ప్రణాళికలు

● వందశాతం ఉత్తీర్ణతకు విద్యాశాఖ కసరత్తు
● విద్యార్థులకు తప్పనిసరిగా వారాంతపు పరీక్షలు
● వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



తాండూరు : పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలోనే తొందరపడటం కంటే ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుసుకొని వందశాతం ఉత్తీర్ణత రాబట్టాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి విద్యార్థుల వివరాలు, వెనుకబడిన సబ్జెక్టు, ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల హాజరు శాతం వంటి వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులతో ఎప్పటికప్పుడు మండల విద్యాధికారులు సమీక్షలు జరుపుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా 10వ తరగతి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారంతపు పరీక్షల్లో విద్యార్థుల చదువు తీరుపై గ్రేడ్‌లుగా విభజించి వెనుకబడిన విద్యార్థి బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ఉపాధ్యాయుల బోధనతో పాటు డిజిటల్ క్లాసులు సునాయాసంగా అర్థమయ్యే విధంగా సిలబస్ బోధన జరుగుతుంది. పదో తరగతిలో ప్రతి పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకుని ప్రత్యేక తరగతులు పెట్టి బోధన చేయనున్నారు. 10వ తరగతిలో ఉపాధ్యాయుల కొరతను ఈసారి తీర్చారు. ఉపాధ్యాయులు లేనిచోట క్వాలిఫై విద్యావలంటీర్లను నియమించి బోధనలు చేపట్టారు. పదవ తరగతికి సంబంధించి ఉపాధ్యాయులు సెలవుపై ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు ప్రెగ్నెన్సీ సెలవుపై వెళితే వారిస్థానంలో ఇతర పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిని బోధన నిమ్మితం సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే ప్రాథమిక స్థాయిలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు లేని కారణంగా బేసిక్ విద్య విద్యార్థులకు ఇంకడం లేదు. ముఖ్యంగా మ్యాథ్స్ సబ్జెక్టులోనే అధిక శాతం విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ప్రాథమిక విద్య సమయం నుంచి విద్యార్థులకు సరైన విద్యను అందిస్తే పదో తరగతిలో సునాయాసంగా ఉత్తీర్ణులు అయ్యే అవకాశం ఉంది. తాండూరు మండలంలో 13 ఉన్నత పాఠశాలలు ఉండగా, తెలుగు, ఇంగ్లీష్ మీడియం 8, ఉర్దూ మీడియంలో 5 పాఠశాలలు ఉన్నాయి. ఉర్దూ మీడియంలో 6 ఫిజికల్ సైన్స్, టీచర్ పోస్టులకు గాను 1 రెగ్యూలర్ టీచర్ మాత్రమే ఉన్నారు. 5 మ్యాథ్స్ పోస్టులకు గాను రెగ్యూలర్ టీచర్లు లేకపోవడంతో ఈ సారి విద్యావలంటీర్లను నియమించి బోధన చేయిస్తున్నారు. 10 వరగతిలో సైన్స్ ల్యాబ్, లైబ్రెరీ మెటీరియల్స్ కొరత లేకుండా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక శిక్ష అభియాన్ ద్వారా ప్రతి పాఠశాలకు రూ.50వేల చొప్పున నిధులు కేటాయించారు. ఈ నిధులతో అవసరమైన ల్యాబ్, లైబ్రెరీ మెటీరియల్ కొనుగళ్లు చేశారు. ఈ సారి పదో తరగతిలో తాండూరు మండలంలో 82శాతం, బషీరాబాద్ మండలంలో 85.62శాతం, యాలాల మండలంలో 81శాతం, పెద్దేముల్ మండలంలో 89.6శాతం ఉత్తీర్ణత వచ్చాయి. తాండూరు పట్టణంలో ప్రైవేటు పాఠశాలైన కృష్ణవేణి టాలెంట్‌లో నలుగురు విద్యారులు 10.10 గ్రేడ్ సాధించారు. పెద్దేముల్ మండలం మంబాపూర్, కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందూరులో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. యాలాల మండలం ప్రతిభ రెసిడెన్షియల్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సారి 10.10 గ్రేడ్ సాధించే లక్ష్యం, వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా ఎప్పటికప్పుడు సమీక్షించి విద్యార్థులను చదువుపై దృష్టి పెట్టే విధంగా చర్యలు చేపట్టారు.

త్వరలో.. డయాలసిస్ కేంద్రాలు

● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు
● తాండూరులో 10, వికారాబాద్‌లో 5 యూనిట్లు
● జిల్లాలో రెండు ఆసుపత్రుల్లో ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) వికారాబాద్ జిల్లాలో డయాలసిస్ రోగులకు ఊరట లభించబోతోంది. జిల్లాకు మంజూరు చేసిన రెండు డయాలసిస్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో తాండూరు జిల్లా ప్రభుత్వాసుపత్రితో పాటు వికారాబాద్‌లోని ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం... డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించింది. డయాలసిస్ కేంద్రాలు నిర్వహణ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొనసాగనున్నాయి. డయాలసిస్ కేంద్రాల్లో రక్తశుద్ధి పరికరాల ఏర్పాటు, ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకుల నియామకం వరకు నిర్వాహకులే బాధ్యత వహించనున్నారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయనున్న ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వైద్యుడిని వారికి సహాయంగా నియమించనున్నారు. ఒక్కో రోగికి డయాలసిస్ చేసినందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధుల నుంచి రూ.1,375 చెల్లించనుంది.

అందుబాటులో లేక ఇబ్బందులు...

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి జిల్లాలో సరైన చికిత్స అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సైతం డయాలసిస్ సదుపాయం లేకపోవడంతో జిల్లా ప్రజలు రాష్ట్ర రాజధానికి పరుగులు తీయాల్సి వస్తోంది. హైదరాబాద్‌కు చేరుకోవాలంటే రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులు గంటల తరబడి ప్రయాణం చేయకూడదు. అలా చేస్తే ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంటుంది. వ్యాధిగ్రస్తులకు వారానికి ఒకసారి డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. కృత్రిమ రక్తశుద్ధి చేయించుకునేందుకు బాధితులు వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు విశ్రాంతి చాలా అవసరం. ఎటూ కదలకుండా జాగ్రత్తగా ఉండాలి. అయితే డయాలసిస్ చేయించుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి రావడంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 40 ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏరాటు చేయాలని నిర్ణయించింది. కిడ్నీ వ్యాధులతో బాధ పడుతున్న రోగుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది.

పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు..

జిల్లాలో కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరిగిపోతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యాధి గురించి తెలియక... సకాలంలో సరైన చికిత్స పొందలేక వ్యాధి ముదిరి ప్రాణాలు కోల్పోతున్నారు. డయాలసిస్ చికిత్స అందుబాటులో లేక కిడ్నీ వ్యాధిగ్రస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రెండు డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేసింది.

డయాలసిస్ కోసం ప్రత్యేక వైద్య నిపుణులు...

డయాలసిస్ కేంద్రాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసేందుకు ప్రత్యేక వైద్య నిపుణులు, సాంకేతిక సహాయకులు, సిబ్బందిని నియమిస్తారు. డయాలసిస్ చికిత్స చేసేందుకు కార్డియాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, యూరిలజిస్టల సేవలు ఎంతో అవసరం. జిల్లాలో ఎక్కడ కూడా డయాలసిస్ సేవలు అందుబాటులో లేకపోవడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులు హైదరాబాద్ వెళ్లకతప్పడం లేదు. మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్న వారిలో 20 శాతం వరకు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. రోజూ తీసుకునే ఆహారం, అలవాట్ల ప్రభావం, ఇతర రోగాల నియంత్రణకు వాడే మందుల ప్రభావం కిడ్నీలపైన ఉంటోంది. ఫలితంగా ఎంతో మంది కిడ్నీ సంబంధమైన వ్యాధులకు లోనవుతున్నారు. అయితే రోగం ముదిరి సమస్య తీవ్రమైన తరువాత గానీ వారు తాము కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నామనే విషయం తెలుసుకోలేకపోతున్నారు. వ్యాధి తీవ్ర ఆధారంగా డయాలసిస్ ఎన్ని రోజులకు ఒకసారి నిర్వహించాలనేది వైద్య నిపుణులు నిర్ణయిస్తారు. కిడ్నీల్లోని రక్తం శుద్ధి చేసి తిరిగి పంపింగ్ చేసి తిరిగి యథాస్థితికి తీసుకు వచ్చే ప్రక్రియనే డయాలసిస్. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒకసారి డయాలసిస్ చేసుకుంటే రూ. 3 వేల నుంచి రూ. 8 వేల వరకు ఖర్చు చేసుకోవాల్సి వస్తుంది. రవాణా ఛార్జీలు, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.

నెల రోజుల్లోగా అందుబాటులోకి ....

జిల్లాకు మంజూరు చేసిన డయాలసిస్ కేంద్రాలను వచ్చేనెలలోగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వికారాబాద్‌లో 5, తాండూరులో 10 యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ చేసేందుకు ఉపయోగించే డయలైజర్‌ను మూడు, నాలుగు సార్లు ఉపయోగిస్తుంటారు. ఒకే డయలైజర్‌ను ఎక్కువ మందికి వినియోగించడం వల్ల దాని పనితనం తగ్గడమే కాకుండా రోగులకు ఇతర ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే డయాలసిస్ కేంద్రాల్లో సింగిల్ యూజ్ డయలైజర్‌ను వినియోగించేలా చర్యలు చేపట్టింది. ఈ విధానం వల్ల డయాలసిస్‌తోనే జీవిస్తున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. డయాలసిస్ విధానంలో దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ డయలైజర్ పద్ధతి అమల్లోకి తీసుకువచ్చింది.

మేడ్చల్ మండలం మునిరాబాద్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం మానిటరింగ్ టీం సందర్శించి రికార్డులను, విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో పూడూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.చిదంబరం, ఎ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

- మేడ్చల్



కలెక్టర్ ఆదేశించినా తీరని ట్రాఫిక్ సమస్య

- మేడ్చల్ జాతీయ రహదారిపై
- అడ్డదిడ్డంగా నిలుపుతున్న ఆటోలు
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు
- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రజలు



మేడ్చల్ జాతీయరహదారిపై డిపో ఎదుట అడ్డదిడ్డంగా నిలిపిన ఆటోలు

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ జాతీయ రహదారిపై ఆర్టీసీ డిపో ఎదుట నిత్యం స్తంభిస్తున్న ట్రాఫిక్‌తో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని పోలీసులకు సూచించారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ముఖ్యంగా ఆర్టీసీ డిపో ఎదుట జాతీయ రహదారిపై అడ్డదిడ్డంగా నిలుపుతున్న ఆటోలతో ఇటు వాహనదారులు అటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ సమస్య మరీ తీవ్రంగా ఉంటోంది. మేడ్చల్ జాతీయ రహదారిపై డిపో ఎదుట ఇటు కిష్టాపూర్ రోడ్డులో అటు వినాయక్‌నగర్ కాలనీ రోడ్డులో ఆటోలను నిలుపుతున్నారు. ఇక్కడే రోడ్డు వెంబడి కూరగాయల దుకాణాలు, చిరు వ్యాపారస్తులు వివిధ వ్యాపారాలను నిర్వహిస్తుంటారు. దీంతో ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలు రోడ్డుపైనే నిలుపుతున్న ఆటోలతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇష్టానుసారంగా అడ్డదిడ్డంగా ఆటోలను ఎక్కడపడితే అక్కడ నిలుపుతుండటంతో ట్రాఫిక్ స్తంభించిపోతున్నది. ఇదే ప్రాంతంలో డిపో నుంచి ఆర్టీసీ బస్సులు రోడ్డుపైకి రావడం, జాతీయ రహదారి నుంచి డిపోలోకి వెళ్లడం జరుగుతుంది. ఆటోలు రోడ్డుపైనే నిలపడంతో ఆర్టీసీ బస్సులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్రమాదాలూ జరుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలల, కాలేజీల విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఆ సమయంలో ట్రాఫిక్ స్తంభించిపోతున్నది. మేడ్చల్ జాతీయ రహదారిపై ఆర్టీసీ డిపో ఎదుట ఆటోల నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు. అడ్డదిడ్డంగా నిలుపుతున్న ఆటోలతో ప్రజల ఇబ్బందులు పడుతున్నా డ్రైవర్లు పట్టించుకోవడం లేదు. స్థానిక పోలీసులు కూడా ఈ సమస్యపై కనీస చర్యలు తీసుకోరు. ఈ ప్రాంతంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేకంగా ఓ కానిస్టేబుల్‌ను ట్రాఫిక్ నియంత్రణ కోసం ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు కోరుతూనే ఉన్నారు. ప్రస్తుతం మేడ్చల్‌లో ప్రధాన సమస్యగా మారిన ఈ సమస్య నివారణకు ట్రాఫిక్ పోలీసులు, స్థానిక పోలీసులు కనీస చర్యలు చేపట్టాలని మేడ్చల్ ప్రజలు కోరుతున్నారు.



గిరిజన మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

గిరిజన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ పట్టణంలో లంబాడ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న గిరిజన మహాసభ వాల్‌పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 31న ఎల్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ కోర్టు రోడ్డులో గిరిజన మహాసభను నిర్వ హిస్తున్నారు. ఈ సభను విజయవంతం చేయాలని ఎల్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధన్‌రాజ్‌నాయక్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్ పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉప్పలమ్మకు బోనాలు



బోనాలు తీసుకెళుతున్న మహిళలు

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం ఉద్దెమర్రి గ్రామంలోని మల్లన్నగుడి సమీపంలో వెలిసిన ఉప్పలమ్మ అమ్మవారికి సోమవారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. మల్లన్నస్వామి ఆలయ పూజారి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. బోనాల సమర్పణ అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున సంఘం అధ్యక్షుడు సంజీవ్‌యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'



ఎంఈవో వసంతకుమారికి వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

శామీర్‌పేట రూరల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల శాఖ అధ్యక్షుడు గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం శామీర్‌పేట మండలం విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వసంతకుమారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం ఓపీఎస్‌ను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల ప్రధాన కార్యదర్శి ఎస్. సంజీవ, జిల్లా కార్యదర్శి తిరుమలేష్, కార్యదర్శులు కరుణాకర్, హతీరామ్, రామగణేష్, మహేష్, కుమార్, సత్యం, సతీష్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎండీవో దేవసహాయంకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎస్‌ఎఫ్‌ఐ

మేడ్చల్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు ఎండీవోకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ వస్తే మా బ్రతుకులు మారుతాయనుకున్న విద్యార్థులకు నిరాశే మిగిలిందన్నారు. ఇప్పటికైనా స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంటే విడుదల చేయకుంటే ఆగస్టు 28వ తేదీన 3 వేల మంది విద్యార్థులతో మేడ్చల్ ప్రజాదర్బార్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్, ప్రశాంత్, పల్లవి, బాలకిరణ్, నర్సింహ, శ్రావణ్, పూజ, రుచిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



సంతకాల సేకరణ చేస్తున్న కాంగ్రెస్ మహిళా నేతలు

మేడ్చల్ : పార్లమెంటు ఉభయ సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి చిట్టిమిల్ల రాగజ్యోతి ఆధ్వర్యంలో మేడ్చల్‌లో సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటి సంతకాల సేకరణ జరుగుతున్నట్లు రాగజ్యోతి ఈ సందర్భంగా తెలిపారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభలతో పాటు అన్ని సంస్థల్లో ఈ రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు పోరాటం ఆగదని తెలిపారు. కార్యక్రమంలో మోనాలిస, శ్రీలత, శైలజ, విజయలక్ష్మీ, సరస్వతి, రేఖ, సరళ, రాణి, సంగీత, జ్యోతి, మాధవి, సంతోషి, రియా, శోభ, లావణ్య, భాగ్య, పూజ, సుధా, సోని తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వృద్ధ మహిళలను శాలువాతో కప్పి సత్కరించారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతి



ఆర్ఐ నాగజ్యోతికి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్ రూరల్ : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు ఆర్ఐ నాగజ్యోతికి వినతిపత్రం అందజేశారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి వచ్చినందున ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ నాయకులు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ గౌడ్, నాయకులు విక్రంరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కేశవరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, విష్ణు, శ్రీనివాస్, శ్రీరాములు, సర్వేశ్వర్‌రెడ్డి, కిషన్, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను

ప్రశాంతంగా నిర్వహించాలి

- జిల్లాలో 14 చెరువుల్లో నిమజ్జన కార్యక్రమం
- చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు
- సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎం.వి.రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కీసర రూరల్ : గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వి. రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవాలపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, జిల్లా అధికారులతో, సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పరిధిలో 14 చెరువుల్లో నిమజ్జన కార్యక్రమం జరుగుతున్నందున ఆ చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల వద్ద క్రేన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. బారికేడ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి తీసుకోవాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌లకు, డీపీవోకు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. చెరువుల వద్ద మెడికల్ క్యాంపుల ఏర్పాటు చేయాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో పోలీసుశాఖ అప్రమత్తంగా ఉండాలని, చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ షెహనాజ్‌ఖాసీం, మల్కాజ్‌గిరి డీసీపీ శర్మ, డీఆర్వో సురేందర్‌రావు, కీసర ఆర్‌డీవో హనుమంత్‌రెడ్డి, డీపీవో సురేష్‌మోహన్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌లు, జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు భగవంత్‌రావు, శశిధర్, రాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.వి.రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నదున రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, నీటితో నిండిన క్వారీగుంతలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జేసీ ధర్మారెడ్డి, డీఆర్వో సురేందర్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్ కార్యదర్శి సస్పెన్షన్

ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లాలోని శామీర్‌పేట్ మండలంలోని దేవరయాంజాల్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాస్‌ను సస్పెన్షన్ చేస్తూ సోమవారం జిల్లాకలెక్టర్ ఎం.వి.రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. బి.శ్రీనివాస్ గతంలో యాదాద్రి- భువనగిరి జిల్లా రాజాపేట్ మండలం పరిధిలోని రఘునాథ్‌పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో...గ్రామపంచాయతీకి చెందిన స్థలాన్ని ఇతర వ్యక్తులకు(నలుగురికి) రిజిస్ట్రేషన్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినందుకు గానూ అతన్ని విధులను నుంచి సస్పెన్షన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మరుగుదొడ్ల వినియోగంపై

ప్రజలకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ ఎం.వి.రెడ్డి

కీసర రూరల్: మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వచ్ఛమేడ్చల్‌పై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను వోడీఎఫ్ జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోస్టర్‌లను ప్రతి మరుగుదొడ్ల గోడలపై, గ్రామాల్లోని ముఖ్య కూడళ్లల్లో ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛమేడ్చల్‌లో భాగంగా వోడీఎఫ్‌గా జిల్లాను ప్రకటించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములయ్యారని, ముఖ్యంగా ఎంపీడీవోలు, ఈవోపీఆర్‌డీలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో కృష్ణ, డీపీవో సురేష్‌మోహన్, డీఆర్‌డీవో కౌటిల్య, ఆర్‌డీవో హనుమంత్‌రెడ్డి, డీఈవో ఉషారాణి, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్‌డీలు, తదితరులు పాల్గొన్నారు.

దవాఖానాల కొరత

- జిల్లాలో రోజురోజుకు రెట్టింపు అవుతున్న జనాభా
- ఒకప్పటి పల్లెలు.. నేడు పట్టణాలు
- ఒక్కో గ్రామ పంచాయతీలో 20 వేల నుంచి 50 వేల వరకు జనాభా
- జనాభాకు తగ్గట్టుగా పీహెచ్‌సీలు కరువు
- ప్రస్తుతం జిల్లాలో 18 పీహెచ్‌సీలు, కొత్తగా 17 యూపీహెచ్‌సీలు మంజూరు
- మరో 35 వరకు కావాలని వైద్యశాఖ ప్రతిపాదన
- జడ్పీలోనూ తీర్మానం చేయాలని కోరిన డీఎంహెచ్‌వో



కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

నగరం శరవేగంగా విస్తరిస్తోంది. ఒకప్పుడు పల్లెలు నేడు పట్టణాలుగా మారిపోయాయి. పది సంవత్సరాల కిత్రం రెండువేల జనాభా గల గ్రామాలు..ప్రస్తుతం 20వేలకు చేరుకున్నాయి. జిల్లాలోని కీసర, కాప్రా, కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్‌గండిమైసమ్మ మండలాలు దినదిన అభివృద్ధి చెందుతున్నాయి. జిల్లాలో పెద్ద, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు పెద్దఎత్తున వెలుస్తున్నాయి. దీంతో శివారు ప్రాంతాల్లో జనాభా రెట్టింపుస్థాయిలో పెరుగుతుంది. 2011జనాభా ప్రకారం 24లక్షల వరకు జనం ఉన్నారు. ప్రస్తుతం దాదాపు 28లక్షల వరకు జనాభా వరకు చేరుకుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏదైనా జబ్బు చేసినప్పుడు సర్కారు దవాఖాను వెళ్లినట్టయితే...ప్రైవేట్ ఆస్పత్రి మాదిరిగా పెద్ద క్యూ లైన్ ఉంటుంది. జనాభాకు తగ్గట్టుగా ప్రభుత్వ వైద్యశాలలు లేకపోవంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. పేదల ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకునే పరిస్థితి లేదని, అన్ని సౌకర్యాలు ఉండి, వైద్యులు ఉన్న సర్కారు దవాఖానాల్లో వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో నగర ప్రాంతాల్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(యూపీహెచ్‌సీ) ఏర్పాటు చేసేందుకు జిల్లాయంత్రాంగం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కొత్తగా జిల్లాకు 17యూపీహెచ్‌సీలను మంజూరు చేసింది. వీటిని త్వరలోనే ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. వైద్యులు, సిబ్బంది, భవనాల ఎంపిక వంటి ప్రక్రియను చేపట్టారు. జిల్లాలో ప్రస్తుతం 18ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీ) ఉన్నాయి. వీటిలో 24గంటలు పనిచేసే 11పీహెచ్‌సీలతోపాటు 7 అర్బన్ హెల్త్ సెంటర్లు, ఒకటి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, మరొకటి ఏరియా ఆస్పత్రి ఉంది. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణప్రాంతాల్లో 97సబ్‌సెంటర్లు ఉన్నాయి. జిల్లాలో 15వరకు 108 సర్వీసులు ఉన్నాయి. అదేవిధంగా జిల్లాలో రెండు 104 సర్వీసులు ఉన్నాయి. ప్రభుత్వం ఆదనంగా 17 కొత్త పీహెచ్‌సీలను మంజూరు చేసినప్పటికీ సరిపోని పరిస్థితి. ఈ నేపథ్యంలో జిల్లాకు మరో 35 కొత్తగా పీహెచ్‌సీలను మంజూరు చేసేలా ప్రజా ప్రతినిధులు తీర్మానం చేయాలని ఇటీవల జరిగిన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో డీఎంహెచ్‌వో దాస్యానాయక్ కోరారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నగరానికి చేరువలో ఉండటంతో రోజురోజుకు జనాభా రెట్టింపు అవుతుందని, కనీసం 50వేల జనాభాకు ఒక ఆస్పత్రి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు కూడా కొత్తగా పీహెచ్‌సీలను మంజూరు చేయాలని మంత్రుల దృష్టికి తెచ్చారు. సర్కారు దవాఖానాల్లో మెరుగైన వైద్యం అందించే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. వ్యాధుల ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని ఆస్పత్రుల్లోనూ వైద్యులు ప్రజలు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకుంటుంది. ప్రతి కాన్పూ ఆస్పత్రుల్లో జరిగేలా రంగం సిద్ధం చేస్తోంది. మాతా, శిశు మరణాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. లక్ష కాన్పుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 92 మంది మృతి చెందుతుండగా, మేడ్చల్‌జిల్లాలో 76మంది వరకు ఉన్నారు. అదేవిధంగా పుట్టిన వేయి మంది శిశువుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 39మంది మృతిచెందగా, జిల్లాలో 28మంది వరకు ఉన్నారు. గర్భం దాల్చిన వెంటనే వైద్యుల సూచనలు పాటించాలని, నాలుగుసార్లు వైద్యపరీక్షలు చేయించుకుంటూ, 100ఐరన్ మాత్రలను వేసుకోవాలన్న అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ప్రధానంగా డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ల భారిన పడి సతమతవుతారు. చలి పెరగడం మూలంగా స్వైన్ ఫ్లూతోపాటు చర్మ సంబంధ వ్యాధుల భారీ పడే అవకాశం ఉంది. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ వైద్యశాలల్లోని వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుండటంతో...ఆస్పత్రులకు రోగుల రాక పెరిగింది. గతంలో రోజుకు 10మంది కూడా రోగులు వచ్చేవారు. కాదు. ప్రస్తుతం ఒక్కో మండల కేంద్రంలోని ఆస్పత్రులకు రోజువారీగా 50నుంచి 100మంది వరకు వస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో కాన్పుల కోసం వెళ్తే సిజేరియన్ చేస్తున్నారని, ప్రభుత్వ ఆస్పత్రుల వైపు అధిక శాతం మొగ్గు చూపుతున్నారు. సర్కారు దావాఖాల్లో అమ్మఒడి కార్యక్రమం అమలు చేస్తుండటంతో గతంతో పోలిస్తే రెట్టింపుస్థాయిలో కాన్పులు జరుగుతున్నాయి. జనానికి సరిపడ ఆస్పత్రులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరిన్ని దవాఖానాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సర్కారు దవాఖానాల్లో పక్కాగా ఇ-మెడిసిన్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సర్కారు దవాఖానాలకు వచ్చే పేదరోగులకు పారదర్శకంగా మందుల పంపిణీ జరుగాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఇ-మెడిసిన్ (ఔషధాల ఆన్‌లైన్ నమోదు, పంపిణీ విధానం) ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా... ఆస్పత్రికి వచ్చే రోగులకు మందులను ప్రైవేట్‌దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాలంటూ చీటీలు రాసిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా వైద్యశాలలకు మందులు సరఫరా చేస్తున్నప్పటికీ, కొందరు సిబ్బంది మ్యానువల్ విధానాన్ని ఆసరాగా తీసుకుని పక్కదారి పట్టిస్తున్నారని రోగులు అంటున్నారు. ఔషధాలు వచ్చినట్టు నమోదు పుస్తకాల్లో రాసిపెడుతూ ప్రైవేట్ దుకాణాలకు అమ్ముకుంటున్నారన్న అపవాదు ఉంది. ఈ నేపథ్యంలో ఆస్పత్రికి సరఫరా అయ్యే ప్రతి మందు గోళి పారదర్శకంగా పంపిణీ చేయాలని సర్కారు సంకల్పించింది. ఈ క్రమంలోనే పంపిణీని ఆన్‌లైన్ చేయాలని చేసింది. ప్రతి వైద్యశాలలో కంప్యూటర్ ఏర్పాటు చేసి రోగి చిరునామాతో పాటు ఇచ్చిన మందుల వివరాలు నమోదు చేశాక వాటిని అందజేస్తున్నారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లోనూ ఈ విధానం అమలవుతోంది.

మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు



ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. జిల్లాకు కొత్తగా17 యూపీహెచ్‌సీ లను మంజూరు చేసింది. వీటిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో జనాభాకు అనుగుణంగా ఆస్పత్రులు లేవు. మరో 35వరకు ఆస్పత్రులు అవసరం ఉన్నాయి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇ-మెడిసిన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం.

- డీఎంహెచ్‌వో డాక్టర్ దాస్యానాయక్

పంచాయతీ పరిధిలో 40 వేల మొక్కలు

- మొక్కల సంరక్షణకు బ్రిగేడ్‌ల ఏర్పాటు
- 200 మొక్కలకు 10 మంది బ్రిగేడ్‌లు
- నాటిన ప్రతిమొక్కకు జియోట్యాగింగ్
- రాష్ట్ర , జిల్లా స్థాయిలో 'హరితమిత్ర' అవార్డులు

సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎం.వి.రెడ్డి

కీసర రూరల్ : పంచాయతీ పరిధిలో తప్పనిసరిగా 40వేల మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. హరితహారం పురోగతిపై సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 40లక్షల లక్ష్యానికి ఇప్పటి వరకు 21 లక్షల మొక్కలను నాటడం జరిగిందని వెల్లడించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 40వేల మొక్కలు తప్పనిసరిగా నాటాలన్నారు. ప్రతి వారం హరితహారంపై సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హరితహారంలో పురోగతి సాధించని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. 2000 మొక్కలకు కనీసం 10 మంది బ్రిగేడ్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో సుమారుగా 51 మంది గ్రీన్ బ్రిగేడ్‌లను నియమించాలని సూచిచారు. నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 21 లక్షల మొక్కలు నాటగా 16లక్షల మొక్కలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో హరితమిత్ర అవార్డులను అందజేస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 425 అవార్డులకు రూ.15 కోట్లను వెచ్చిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయిలో 13 అవార్డులు ఉన్నాయన్నారు. జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధి, అటవీశాఖ అధికారి, జనరల్ కేటగిరిలో లక్ష రూపాయలు చొప్పున నగదు బహుమతి, మూడు గ్రామపంచాయతీలకు రూ.5లక్షలు, రూ.3.5లక్షలు, రూ.2.5లక్షల చొప్పున, ఉత్తమ మండలం, ఉత్తమ మున్సిపాలిటీకి రూ.8లక్షలు, ఉత్తమ పాఠశాల, ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ, టెక్నికల్ కళాశాలలకు రూ.2లక్షల చొప్పున నగదు బహుమతి అందిస్తారని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ కలెక్టర్, అటవీశాఖ అధికారి, ఎమ్మెల్యే, జనరల్ కేటగిరి కింద రూ.2లక్షలు, ఉత్తమ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్, మండలం, పాఠశాలకు రూ.15 లక్షల చొప్పున హరిత మిత్ర అవార్డులను అందించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డీఎఫ్‌వో కృష్ణ, డీపీవో సురేష్ మోహన్, డీఆర్‌డీవో కౌటిల్య, ఆర్డీవో హనుమంత్‌రెడ్డి, డీఈవో, ఎంపీడీవోలు, ఈవోపీఆర్‌డీలు పాల్గొన్నారు.

మత్స్యశాఖలో కదలిక

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- నీళ్లున్న చెరువుల్లోకి చేప పిల్లలు
- సెప్టెంబర్ మొదటి వారంలో చేపలను వదులుతాం
- టెండర్ ప్రక్రియ పూర్తయింది.
- హోల్‌సేల్ మార్కెట్‌గా శేరిగూడ చేపల పెంపక కేంద్రం
- జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : నీలి విప్లవానికి వరుణ గండం' శీర్షికపై మత్స్యశాఖ అధికారులు స్పందించారు. సెప్టెంబర్ మొదటి వారంలో చెరువుల్లో చేపలను వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి వెల్లడించారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. చెరువుల జాబితా తయారు చేస్తున్నాం. చెరువుల్లో 1/3 శాతం నీరున్న చెరువులను గుర్తిస్తున్నాం. జిల్లాలోని కేశంపేట, ఫరూక్‌నగర్, కొందుర్గు, శంషాబాద్, షాబాద్‌లోని పహిల్వాన్ చెరువుతో పాటు అబ్దుల్లాపూర్ చెరువులో నీరు చేరింది. చేపల పెంపకంపై త్వరలో జిల్లాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 50 చెరువుల్లో 144.99 లక్షల 34-40 ఎంఎం సైజు గల చేపలను వదిలేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే అనాజ్‌పూర్ చెరువులో 1.76 లక్షల చేపలను (82-100 ఎంఎం సైజు) వదిలేందుకు సిద్ధంగా ఉన్నాం. 35-40 ఎంఎం చేపకు 58 పైసలు, 82-100 ఎంఎం సైజుగల చేపకు 1.29 పైసలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఇతర జిల్లాల నుంచి చేప విత్తనాలను తెప్పిస్తున్నాం. సీడ్ సిద్ధంగా ఉంది. శేరిగూడలో చేపల పెంపక కేంద్రాన్ని వచ్చే ఏడాది హోల్‌సేల్ మార్కెట్‌గా మార్చనున్నాం. మత్స్యశాఖలో సిబ్బది కొరత కారణంగా ఇబ్బందులు నెలకొంటున్నాయి. ప్రభుత్వం సిబ్బందిని నియమిస్తే బాగుంటుంది.

ప్రజావాణికి అధికారులు

తప్పనిసరిగా హాజరుకావాలి

● కలెక్టర్ రఘునందన్‌రావు



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పతనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రలో ఆయన ప్రజల నుంచి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుదూరం నుంచి సమస్యలతో వస్తున్న వారి పట్ల సానుకూలంగా స్పదించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను 30 రోజుల్లోగా పరిష్కరించేలా చూడాలని చెప్పారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వర్షం కురియగానే మొక్కలను నాటాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో జేసి సుందర్ అబ్నార్, సీపీ శర్మ, డీఆర్వో భవాని శంకర్, తదితరులు ఉన్నారు.

పెద్దవేడును జీపీగా మార్చాలని కలెక్టర్‌కు వినతి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): షాబాద్ మండలం పెద్దవేడు గ్రామాన్ని గ్రామ పంచాయతీగా మార్చాలని కోరుతూ గ్రామస్థులు జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. పెద్దవేడు గ్రామంతో పాటు పెద్దవేడు తాండాను కలుపుకుని సుమారు 700 వరకు జనాభా ఉందని తెలిపారు. అనుబంధ గ్రామంగా ఉండటం వల్ల తమ గ్రామంతో పాటు తాండ అభివృద్ధికి నోచుకోవటం లేదని గ్రామస్థులు శ్రీనివాస్‌గౌడ్, కిష్టయ్య, తులసిరెడ్డి, నారాయణరెడ్డి, యాదయ్య, మహేందర్, స్వామి తెలిపారు.

ఏడు నియోజక వర్గాలకు బీజేపీ కన్వీనర్ల నియామకం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు భారతీయ జనతాపార్టీ కన్వీనర్లను నియమించింది. రాం జేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా మొండ్రా కొమరయ్యను నియమించగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా బి. జంగారెడ్డిని నియమించారు. అలాగే షాద్‌నగర్ నియోజక వర్గ కన్వీనర్‌గా దేవల్లి అశోక్‌గౌడ్, శేరిలింగంపల్లి కన్వీనర్‌గా పోరెడ్డి, బుచ్చిరెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్‌గా వంగ మధుసూదన్‌రెడ్డి, మహేశ్వరం కన్వీనర్‌గా వీరన్న ధీరజ్‌రెడ్డి, కల్వకుర్తి కన్వీనర్‌గా మట్ట వెంకటేష్‌గౌడ్‌ను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి తెలిపారు.

మరుగున పడిన మరుగుదొడ్లు

- బిల్లులు చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం
- లబ్ధిదారుల ఆందోళన
- స్వచ్ఛభారత్ అభాసు పాలు
- గతేడాది 15,724 మంజూరు
- ఇప్పటి వరకు పూర్తయినవి 3022 మాత్రమే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించేందుకు ప్రభుత్వం చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు జిల్లాలో నత్తనడక సాగుతున్నాయి. స్వచ్ఛ భారత్ మిషన్ కింద గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మించేందుకు కేంద్రం భారీగా నిధులు ఖర్చు చేస్తున్న విషయం తెలిసిందే. దశల వారీగా గ్రామాలను ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. ఇందుకు అవసరమైన నిధులను ఉపాధి హామీ పథకం, గ్రామీణ నీటిసరఫరా విభాగాల ద్వారా సమకూరుస్తోంది. ఒక్కో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించేందుకు లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 12వేల రూపాయిలు అందచేస్తుంది. ఆరంభంలో దీనికి మంచి స్పందన వచ్చింది. లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. కానీ తరువాత పర్యవేక్షణలోపంతో ఈ కార్యక్రమం ముందుకు సాగడంలేదు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన డబ్బుసకాలంలో అందడం లేదు. దీంతో అనేక మండలాల్లో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. లబ్ధిదారులకు బిల్లులు చెల్లించ పోవడంపై రెండు రోజుల కిందట జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో కూడా చర్చ జరిగింది. అధికారుల తీరుపై ఎమ్మెల్యే యాదయ్యతో పాటు మరికొందరు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అధికారులు బిల్లులు చెల్లించకుంటే ఆశించిన లక్ష్యాలు సకాలంలో సాధించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని కోరారు. ఇదిలా ఉంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 668 గ్రామ పంచాయతీలలో 3,13,129 గృహాలు ఉండగా వీటిలో 1,32,129 గృహాలకు మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. గడిచిన ఏడాది ప్రతి మండలంలోని అయిదు గ్రామాలను ఎంపిక చేసి వాటిలో సంపూర్ణ మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించారు. ఉమ్మడి జిల్లాలో 140 గ్రామాల్లో సుమారు 17వేల మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించారు. అయితే ఆశించిన స్థాయిలో పనులు ముందుకు సాగడం లేదు. 2016లో చేపట్టిన ఈ పనులు ఇంత వరకు పూర్తికాలేదు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం ద్వారా 2016-17లో ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలో 15724 మరుగుదొడ్లు మంజూరు చేయగా ఇందులో ఇప్పటి వరకు కేవలం 3022 మాత్రమే పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్మాణ పనులు పర్యవేక్షించేందుకు కేంద్రం నిఘా కూడా ఏర్పాటు చేసింది. ఎప్పటికప్పుడు ఫోటోలో తీయించి వీటిని అప్‌లోడ్ చేయిస్తోంది. పనులు జరుగు తున్నా యా? అనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం కూడా వినియోగిస్తోంది. ఇందుకోసం ప్రతి మరుగు దొడ్డి నిర్మాణం జరిగే చోట జియో ట్యాగింగ్ ఏర్పాటు చేస్తోంది. నిర్మాణాలు పూర్తిచేసిన వారికి బిల్లులు చెల్లించేందుకు ఇది దోహదపడుతుంది. కానీ లబ్ధిదారులకు ఈ సాంకేతిక పరిజ్ఞానం కూడా అక్కరకు రావడం లేదు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారు బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది.



విద్యార్థి లోకం గర్జిస్తే

కేసీఆర్ సర్కార్ పతనం

- ఆమనగల్లులో టీవీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థి పోరుగర్జన సభ
- రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపాటు
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమం తప్పదు
- తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్



పోరు గర్జన సభలో పాల్గొన్న విద్యార్థి,విద్యార్థులు

ఆమనగల్లు: విద్యార్థి లోకం గర్జిస్తే కేసీఆర్ సర్కార్ పతనం తప్పదని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ హెచ్చరించారు. వందలాది మంది విద్యార్థుల ఆత్మబలిదానాలు, సకల జనుల ఉద్యమపోరాట ఫలితంగా సిద్ధించిన స్వరాష్ట్ర ఫలాలను కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తమ కష్టాలు తొలగుతాయని బావించిన ప్రజలకు కేసీఆర్ నియంత పోకడలు, ఏక పక్ష నిర్ణయాలతో మరిన్ని కష్టాలు తీవ్ర మయ్యాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని , లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని పేర్కొన్న కేసీఆర్ ఊరికో ఉద్యోగం కూడ ఇవ్వలేదని సుధాకర్ఎద్దేవా చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వేదనకు లోనవుతుంటే కేసీఆర్ తన ఇంట్లో నాలుగు ఉద్యోగాలు కల్పించుకున్నాడని ధ్వజమెత్తారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో సోమవారం తెలంగాణ విద్యార్థి యూనియన్ (టీవీఎస్‌యు) ఆధ్వర్యంలో విద్యార్థి పోరు గర్జన సభ నిర్వహించారు. సభకు తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోరు గర్జన సభకు కల్వకుర్తి, మాడ్గుల, తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల్, వెల్దండ మండలాలను విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈసందర్భంగా కళాకారుల ఆట, పాటలు అందరిని అలరించాయి. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు బహుమ తులు ప్రదానం చేశారు.

● విద్యారంగ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

అంనతరం టివిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కట్ట జంగయ్య అధ్యక్షతన జరిగిన విద్యార్థి పోరు గర్జన సభలో చెరుకు సుధాకర్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్రం లోని టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ సంపన్న రాష్ట్రంగా పేర్కొంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరీ విద్యార్థుల ఉపకార వేతన బకాయిలు ఎందు కు విడుదల చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వ్యక్తిగత ప్రచారం, వివిధ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు కోట్లాది రూపాయిలు కేటాయిస్తున్న కేసీఆర్‌కు విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల బకాయిలు చెల్లించడానికి చేతులు రావడం లేదా అని ప్రశ్నిం చారు. ప్రభుత్వ విధానాలు కార్పొరేట్, ప్రైవేట్ విద్యను ప్రోత్సాహించే విధంగా ఉన్నాయన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న నేపంతో రాష్ట్రంలో 3500 ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసేందుకు యత్నిస్తుందని అదే జరిగితే తిరుగుబాటు పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో సరైన వసతు లులేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తద్వారా ఆయా సమస్యలు విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆయన మండిపడ్డారు. పోరు గర్జన సభలో తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని నర్సింహాగౌడ్ మాట్లాడుతూ మాటలతోనే కాలయాపన చేస్తున్నారు తప్ప ప్రజలకు మూడేళ్లలో ఒరిగిందేమి లేదన్నారు. కేసీఆర్ సర్కార్‌పై ప్రజల భ్రమలు తొలగాయని ఆ ప్రభుత్వం ఇక ఎంతో కాలం ఉండదన్నారు. ఆమనగల్లు పట్టణంలో విద్యారంగ సమస్యల పరిష్కారం తెలంగాణ ఇంటి పార్టీ విద్యార్థుల పక్షాన పోరాట కార్యాచరణ చేపడు తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ మాదిగ, వ్యవస్థాపక అధ్యక్షుడు సందీప్‌చమార్, జేపీసీ మండల నాయకులు పాపిశెట్టి రాము, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఇమ్మానియేల్, జేపీసీ రాజు, ఎమ్ఎస్ఎఫ్ గోపి, టివిఎస్ ఎస్ఎఫ్ దినేష్, టీవీఎస్‌యు తాలుకా ఇన్‌చార్జి కె.వెంకటేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన

శిశుఅభివృద్ధి ప్రాజెక్టు అధికారి భవాని

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో వేళకు తెరువని అంగన్‌వాడీ కేంద్రం అంటూ ఈ నెల 19న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి సోమవారం అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా శిశుఅభివృద్ధి ప్రాజెక్టు అధికారి భవాని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 19న అంగన్‌వాడీ కార్యకర్తకు సమావేశం ఉండటంతో రాకలేకపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద పాల్గొన్నారు.

మురికి కూపంగా నాసీన్ చెరువు

కీసర: గతంలో గ్రామస్థులకు తాగునీరు, సాగునీరు అందించిన నాసీన్ చెరువు ప్రస్తుతం మురికికూపంగా మారింది. గత పది సంవత్సరాలతో పోల్చుకుంటే మండల పరిధి దమ్మాయిగూడ గ్రామంలోని నాసీన్ చెరువు చుట్టు ప్రక్కల విచ్చలవిడిగా కాలనీలు వెలిశాయి. దీంతో సాయి శ్రీనివాస్ నగర్, ఎక్స్‌టేన్షన్, అంజనాద్రీ, అంజనాద్రీ ఎక్స్‌టేన్షన్, ఎమ్‌ఎల్‌ఆర్, లేక్‌వ్యూ తదితర కాలనీలలోని ప్రజలు చెరువులోకి కలుషిత నీరును వదులుతూ చెరువును పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారని పలు కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెరువులోకి మురికినీరు రాకుండా ప్రత్యేక ఔట్‌లేట్ ఏర్పాటు చేయాలని పలు సమావేశాల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసినా పట్టించుకునే అధికారి లేకుండా పోయారని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్రామజ్యోతిలో సైతం చెరువు పరిస్థితి మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకొచ్చిన ఫలితం మాత్రం శూన్యంగా మారిందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చెరువులోకి మురికి నీరు వచ్చి చేరడంతో చెరువులో మూగజీవాలు, పందులు చేరడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దీంతో చెరువును అనుకొని ఉన్న కాలనీలలో ఉండే చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా చెరువు ప్రక్కనే శ్మశాన వాటిక అనుకొని ఉండటంతో అంత్యక్రియల సమయంలో వ్యర్థాలు చేరడం వల్ల చెరువు పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కాలనీ వాసులు వాపోతున్నారు. కాగా మత్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనందిస్తున్న, చెరువు పూర్తిగా కలుషితం కావడంతో చెరవులో వెసిన చేప పిల్లలు మొత్తం మృత్యువాత పడ్డాయని మత్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసిన చేప పిల్లలు చనిపోవడంతో పెట్టుబడి పూర్తిగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయామని మత్యకారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా నరసింహ చెరువుగా రెవెన్యూ రికార్డులో ఉన్న చెరువు పేరు కాలక్రమేణా నాసీన్ చెరువుగా మారి పిలువబడుతుంది. కాగా నగరానికి అతి చెరువగా ఉండటంతో రియల్ వ్యాపారం సైతం గ్రామంలో జోరుగా సాగుతుండటంతో 22 ఎకరాల పై చిలుకు ఉన్న చెరువును అనుకోని ఉన్న శిఖం భూమిని రియల్టర్లు కబ్జా చేశారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. దీంతో చెరువు హద్దు రాళ్ల ఏర్పాటు చేయాలని పలు మార్లు గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసిన హద్దు రాళ్లను ఏర్పాటు చేయడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దమ్మాయిగూడ గ్రామంలోని నాసీన్ చెరువులోకి కలుషిత నీరు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


దమ్మాయిగూడ నాసీన్ చెరువు

ఔట్‌లెట్ ఏర్పాటు చేయాలి



చెరువులోకి మురుగునీరు రాకుండా చెరువుపై ఉన్న కాలనీలకు ఔట్ లెట్‌ఏర్పాటు చేయాలి. ఔట్‌లెట్ ఏర్పాటు చేయాలని పలు మార్లు తీర్మానం చేసిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రజల ఆరోగ్యాలను దృష్టి సారించి, చెరవు పై ఉన్న కాలనీలకు ఔట్‌లెట్ ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులను కోరుకుంటున్నాం.

- సాయినాథ్‌గౌడ్, వార్డు సభ్యుడు

చెరువు ప్రక్షాళనకు నిధులు కేటాయించాలి



కలుషితంగా మారిన నాసీన్ చెరువు ప్రక్షాళనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి. చెరువు పూర్తిగా కలుషితంగా మారి దుర్వాసన వెదజల్లుతుంది.అదే విధంగా చెరువు భూమి కబ్జాకు గురికాకుండా రెవెన్యూ అధికారులు చెరువు హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాం.

- కిరణ్‌కుమార్ గుప్తా

'పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలి'


కార్యక్రమంలో మాట్లాడుతున్న గీతా గోరీ

ఘట్‌కేసర్ రూరల్: విద్యార్థులు ఇంజనీరింగు పూర్తి అయిన తరువాత ఉద్యోగాల కోసమే కాకుండా పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని ఎన్‌ఎస్‌ఐసీ ఇండిపెండెంట్ డైరక్టర్ గీతా గీరీ అన్నారు. మండలంలోని కొండాపూర్ విజ్ఞాన్ మహిళ ఇంజనీరింగు కళాశాలలో సోమవారం నిర్వహించిన ఎంట్రప్రినరి కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు తమకాళ్లపై తాము నిలబడటానికి సొంతంగా పరిశ్రమలు స్థాపించే విధంగ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోని వాటిని సాధించుకునే విధంగా సాధన చేయాలని సూచించారు. ఇంజనీరింగు పూర్తి అయ్యే లోపు విద్యార్థు లు ఉద్యోగాలు పొందే విధంగా నూతన అవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. కార్యక్రమంలో మావిన్ ఇన్ఫోటెక్ సీఈవో జెస్సీకా రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రావు, హెచ్‌వోడీలు ఇంద్రాణి, నర్మద, కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె


ఆందోళన చేపడుతున్న తపాలా ఉద్యోగులు

ఘట్‌కేసర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాల ఉద్యోగులు చేపట్టిన దేశావ్యాప్త ఆందోళనలో భాగంగా ఆరవ రోజైన సోమవారం ఘట్‌కేసర్ తపాల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. వేతనాల పెంపుకోసం కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ జడ్జీ కమలేష్ చంద్ర అధ్యక్షతన కమిటీ వేయడంతో పాటు కమిటీ విచారణ చేసి 2016లో కేంద్రానికి నివేదిక సమర్పించిందన్నారు. అప్పట్లోనే సబ్ కమిటీలు వేసి నెలలు గడుస్తున్న కమిటీ సూచించిన అంశాలపై అమలు నోచుకోలేదని వాపోయారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల యూనియన్ నాయకులు వివరించారు. కార్యక్రమంలో వెంకటేష్, సాయిప్రశాంత్, లక్ష్మారెడ్డి, నర్సింహ, ఉమశంకర్, శేఖర్, యాదయ్య, మోహన్, యాదగిరి, ప్రసాద్, రమేష్, అజయ్, మల్లేష్ పాల్గొన్నారు.

క్రీడలు శారీక, మానసిక వికాసానికి దోహదం

ఘట్‌కేసర్: క్రీడలు శారీక, మానసీక వికాసానికి దోహదం చేస్తాయని మండల పరిషత్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సోమవారం జోనల్ స్థాయి పాఠశాల క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలు దేశంలోనే అత్యంత్య పూరాతనమైన క్రీడలన్నారు. గత 30 సంవత్సరాల క్రితం ప్రతి గ్రామంలో ఉదయం, రాత్రి సమయాలలో యువకులు కబడ్డీ అడేవారని దాంతో యువత శక్తివంతంగా ఉండేవారని గుర్తు చేశారు. రాను రాను మారుతున్న పరిస్థితిలతో గ్రామీణ ప్రాంతాలలో కబడ్డీ ఆట కనిపించకుండ పోయిందన్నారు. అంతరించిపోతున్న కబడ్డీకి గ్రామస్థాయిలో పునర్జీవనం కలిగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ ప్రకాష్, ఎంఈవో నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీలు మేకల నర్సింగ్‌రావు, బేతాల నర్సింగ్ రావు, నాయకులు కందకట్ల పద్మారెడ్డి, కట్యూరి నర్సింగ్ రావు, పీడీలు వినోద్, తిరుమల్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

సీపీఎస్ మహమ్మారిని పారద్రోలాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఘట్‌కేసర్: ఉపాధ్యాయ ఉద్యోగ విద్రోహకారి అయిన సీపీఎస్ మహ్మరిని పారదోలినప్పుడే ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రశాంతత లభిస్తుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆంజనేయులు అన్నారు. సోమవారం ఘట్‌కేసర్ మండలంలోని పలు పాఠశాలలో ఆయన ఉపాధ్యాయులతో కలిసి పలు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విదానానికి వ్యతిరేకంగా వచ్చేనెల ఒకటిన జిల్లా కలెక్టర్ల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2004వ నుంచి నియామకమైన ఉద్యోగులందరికి కాంట్రీబ్యుటరీ ఫించను ప్రవేశపెట్టారని దీంతో రాష్ట్రంలో లక్షా ఇరవై వేల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాల భద్రత అగమ్యగోచరంగా మారిందన్నారు. వెంటనే సీపీఎస్ విదానాన్ని రద్దు చేస్తూ పాత పింఛన్ విదానాన్ని పునరుద్దారించాలని గత కొంతకాలంగా ఉద్యామాలు చేస్తున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మృతి చెందిన రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయు ల కుటుంబాలు గ్రాటిట్యూటరి లేక, ఫిఎఫ్ లేక కుటుంబ ఫెన్షన్ అందక ఆర్థిక ఇబ్బందులతో గౌరవ ప్రదమైన జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి రమేష్ కుమార్, మల్లేష్, అంజయ్య, మాలోత్ సాహెబ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కిరణ్

కీసర: మండల పరిధి నాగారం గ్రామం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వాస కిరణ్ కూమార్ గుప్తా ఎన్నికయ్యారు. సోమవారం గ్రామంలో జరిగిన నూతన కమిటీలో మెజారిటీ ఆర్యవైశ్యులు కిరణ్‌కు ఓటు వేసి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షుడిగా బాలమల్లేష్, కార్యదర్శి సంతోష్, సాకేంతిక కార్యదర్శి సుంకు గిరిధర్, కోశాధికారి ధర్మేంద్ర, గౌరవ సలహాదారులు కృష్ణమూర్తి, బాలరాజు, మల్లేష్, చంద్రమౌలి, జగన్నాథం లతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.


నూతన ఆర్యవైశ్య కమిటీ

కనుల పండువగా స్వామివారికి అన్నాభిషేకం

కీసర: సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నాభిషేకం కనుల పండువగా జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంతో మాసం రోజులుగా జరుగుతున్న శ్రావణ మాస పూజలు ముగిశాయి. ఈ సందర్భంగా శ్రావణ మాసం చివరి రోజు కావడం, అందుల్లో అమావాస్య రావడంతో భక్తులు పెద్ద సంఖ్యల్లో ఆలయానికి విచ్చేశారు. ఆనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రత్యేక పూజల్లో భాగంగా తైలాభిషేకంతో పాటు అన్నాభిషేకం నిర్వహించి, ద్వారబంధనం చేయడం జరిగింది. సాయంత్రం ఆలయం తెరువడంతో భక్తులు వెచిచూసి స్వామివారిని దర్శించుకొని తమ మొక్కలను తీర్చుకున్నారు.


స్వామివారికి అన్నాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

అఫిడవిట్ అందజేస్తేనే అనుమతి

- నిర్మాణాల్లో తేడాలొస్తే చర్యలు తీసుకునేలా అంగీకారం
- మునిసిపాలిటీల్లో కొత్తగా 'కామన్ అండర్ టేకింగ్' విధానం
- నూతన విధానంతో అందరిలో గుబులు



వికారాబాద్ అర్బన్: మీరు మునిసిపల్ పరిధిలో కొత్త ఇల్లు లేదా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించే ఆలోచనలో ఉన్నారా...? ఎప్పటిలాగానే అనుమతి పొందడానికి ఒక రకం బిల్డింగ్ ప్లాన్, కట్టుకునేందుకు మరో ప్లాన్ గీయిస్తున్నారా...? ఆగండాగండి... ఎందుకంటే మీరు అలా చేయడం ఇక కుదరదు. ఎందుకంటే పురపాలక శాఖ ఓ కొత్త అస్త్రాన్ని తీసుకొచ్చింది. అదే కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్. అంటే మనం నిర్మించే ఇల్లు, కమర్షియల్ కాంప్లెక్స్ పురపాలక శాఖ నిబంధనల మేరకే నిర్మించకుంటామని, లేదంటే దానిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకునే అధికారం పురపాలక అధికారులకు కల్పిస్తూ రాతపూర్వకంగా రాసి ఇచ్చే అంగీకార పత్రమే కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్. జీవో నెంబర్ 168 ప్రకారం ఇక నుంచి నిర్మించే భవనాలకు ఇది వర్తిస్తుంది.

కామన్ అండర్ టేకింగ్ అంటే..

స్థల యజమానులు, బిల్డింగ్ ఆర్కిటెక్చర్, లైసెన్స్‌డ్ ఇంజనీరు, బిల్డర్.... ఇలా అందరూ కలిసి పురపాలక సంఘం కమిషనర్‌కు మేము మునిసిపల్ శాఖ నిబంధనలు అతిక్రమించకుండా, నిర్ధేశించిన నిబంధనలకు లోబడి, నాణ్యతా ప్రమాణాల ప్రకారమే నిర్మాణం చేపడతాం. ఒకవేళ నిబంధనలను అతిక్రమించి నిర్మాణం చేపట్టినట్లు ఉంటే భవిష్యత్తులో మునిసిపల్ అధికారులు తీసుకునే ఎలాంటి చట్ట ప్రకార చర్యలకైనా మేము లోబడి ఉంటామని సంయుక్తంగా రాసి ఇచ్చే అంగీకార పత్రం. ఈ విధంగా అండర్ టేకింగ్ ఇచ్చి పూర్తయిన నిర్మాణాలకే మునిసిపల్ అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇస్తారు.

ఇబ్బందులు... సమస్యలు

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సెట్‌బ్యాక్‌లు లేకపోవడం వల్ల కాలానుగుణంగా పెరిగే రద్దీకి రహదారులు సరిపోవడం లేదు. అగ్ని ప్రమాదాల వంటి విపత్తులు సంభవిస్తే ప్రాణనష్టం వాటిల్లుతుంది. కొన్ని అపార్ట్‌మెంట్లలో సెల్లార్లు, అదనపు అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా కట్టేస్తున్నారు. అలాంటి వాటిల్లో ఫ్లాట్స్ కొనుగోలు చేసినా ఎలాంటి చట్టపరమైన రక్షణ లభించదు. అవి చట్ట ప్రకారం ఎక్కడ కూడా చెల్లుబాటు కావు. తెలియక కొనుగోలు చేస్తే ఆ తరువాత ఇబ్బందులు ఎదురవడం ఖాయం.

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ప్రాధాన్యం

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రావడం ఇప్పటి నుంచి అంత సులభతరమేమీ కాదు. ప్రతి నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇస్తారు. నిర్మాణానికి సంబంధించి ఎల్‌టీపీలు, యజమానులకే బాధ్యత ఉంటుంది. నిర్మాణం పూర్తయ్యాక నిబంధనలకు విరుద్ధంగా ఉంటే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయరు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని నిర్మాణాలకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం మొదలగు మౌలిక సదుపాయాలు కూడా నిలిపేస్తారు. ఇక నుంచి యజమానులు అనుమతి ఏ విధంగా తీసుకుంటే అలాగే నిర్మించుకోవాల్సి ఉంటుంది. అలాగే క్రయ విక్రయాలు కూడా అంత సులభంగా నిర్వహించుకోలేరు. రుణాలు కూడా లభించవు.

గతంలోనే విధానం..

ఇప్పటి వరకు భవనాలు నిర్మించే యజమానులు రెండు రకాల ప్లాన్లు గీయించేవారు. మునిసిపల్ అధికారుల నుంచి అనుమతి తీసుకునేందుకు నిబంధల మేరకు ఒక ప్లాన్ వేయించే వారు. అయితే భవన నిర్మాణం మాత్రం తమకు నచ్చిన తీరులో నిర్మించుకునునేందుకు మరో ప్లాన్ వేయించుకునేవారు. ఈ విషయం అందరికీ తెలిసిందే. అలా చేసినా తమకేం కాదని, ఒకవేళ అధికారులు వచ్చినా నిర్మాణం పూర్తయ్యాక ఏమి అనరనేది వారి ఆలోచన. అక్రమ నిర్మాణాలపై స్వీయ బాధ్యత లేకపోవడమే ప్రధాన కారణం. భవన నిర్మాణాలపైన కేవలం పట్టణ ప్రణాళిక అధికారులకే బాధ్యత ఉండేది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప వాటి గురించి పట్టించుకునే వారే లేరనేది అందరికీ తెలిసిందే..

అండర్ టేకింగ్‌లోని ముఖ్య నిబంధనలు

- ఎలాంటి నష్ట పరిహారం ఆశించకుండా సెట్‌బ్యాక్ నిబంధనల మేరకు రోడ్డు నిర్మించడం.
- ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా అద్దెకు ఇవ్వడం, విక్రయించడం వంటివి చెల్లనేరవు
- కనీసం మూడేళ్ల చెల్లుబాటయ్యే బిల్డింగ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం.
- బాల్కనీ, మెట్ల కింద ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదు. ఒకవేళ ఉంటే నోటీసులు ఇవ్వకుండానే తొలగించే అధికారం మునిసిపల్ అధికారులకు ఉంటుంది.
- తీసుకున్న అనుమతుల కంటే ఎక్కువ నిర్మాణాలు చేయకూడదు.
- ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించాలి.

నిర్మాణదారులదే పూర్తి బాధ్యత



కొత్తగా నిర్మించే ఇళ్లకు, వాణిజ్య భవనాలకు ఇక నుంచి కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్ తప్పనిసరి. అప్లికేషన్ సమయంలోనే దీనిని తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే నోటీసులు ఇవ్వకుండానే కూల్చేసే అంగీకారాన్ని అప్పగిస్తూ అఫిడవిట్ ఇస్తారు. యజమానులకు ఎల్‌టీపీలకు, బిల్డర్లకే నిర్మాణాలపై పూర్తి బాధ్యత ఉంటుంది.

- మాధవి, టౌన్ ప్లానింగ్ అధికారి, వికారాబాద్ మునిసిపాలిటీ

ఉనికి కోల్పోయిన తనిఖీ

- లోపిస్తున్న జవాబుదారీతనం
- నామమాత్రంగా ఎస్ఎంసీ కమిటీలు
- అవగాహన లేక పట్టుకోల్పోతున్న కమిటీలు
- జిల్లా వ్యాప్తంగా ఇదే తీరు



మద్గుల్ చిట్టంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

వికారాబాద్: ప్రజల భాగస్వామ్యం లేకుండా ఎందులోనూ పురోగతి ఉండదు. సమిష్టి కృషితోనే ఆశించిన ఫలితాలు ఉంటాయి. ఇందులో భాగంగానే పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కమిటీలను ఎంపిక చేశారు. కమిటీలను సమన్వయం చేసుకుంటూ సర్వశిక్ష అభియాన్ ద్వారా ఆయా పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి. పాఠశాలల పనితీరు, మౌళిక వసతుల కల్పన, విద్యాభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి పాఠశాల యాజమాన్య కమిటీలు సమావేశమై చర్చించాల్సి ఉంటుంది. అయితే క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. పాఠశాలల అభివృద్ధికి ఏర్పాటైన పాఠశాల యాజమాన్య కమిటీలు నామ మాత్రంగా మారాయి. జిల్లా వ్యాప్తంగా 1029 పాఠశాలలు పనిచేస్తున్నాయి. 736 ప్రాథమిక, 121 ప్రాథమికొన్నత, 161 ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలలు, 9 తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, 18 కేజీబీవీ, 9 ఎయిడెడ్, 11 గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఈ పాఠశాలల్లో లక్ష మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

కరువైన పర్యవేక్షణ...

తమ పాఠశాలలో ఎలాంటి సదుపాయాలు అవసరం ఉన్నాయి. ఏయే పనులు చేపట్టాల్సి ఉంది. పాఠశాల అభివృద్ధికి ఎలాంటి పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందనే పూర్తి సమాచారం కమిటీలకు ఉండాలి. పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ఎంత ఖర్చు చేశారనే సమాచారం కమిటీలకు అవగాహన ఉండాలి. అదే సమయంలో సిబ్బంది, వారి పనితీరు, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, తరగతి గదుల నిర్వహణ, హాజరు శాతం పెంపు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం తదితర విషయాలకు సంబంధించి సమగ్ర సమాచారం ఉండాలి. ఈ అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. ప్రతి నెలలో మూడో శనివారం విధిగా సమావేశం నిర్వహించాలి. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి చర్చ జరగాలి. అందుకు కావాల్సిన నిధుల కోసం నివేదికలు సిద్ధం చేయాలి. అయితే జిల్లాలో ఇలాంటి సమావేశాలు జరగడం లేదు. ఎక్కడైనా జరిగితే అది నామమాత్రంగానే ఉంటుంది. మహిళా ఎస్ఎంసీ చైర్మన్లు కొనసాగుతున్న చోటవారి భర్తలతో, లేదా సహాయకుల పెత్తనమో ఉంటోంది.

శిక్షణనే మరిచారు...

పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)లకు సమగ్ర శిక్షణ ఇవ్వడం విస్మరించారు. ఎస్ఎంసీల బాధ్యతలు, నిర్వహించాల్సిన విధులు తదితర అంశాలపైన నేటికీ పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం గమనార్హం. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సమావేశాలు నిర్వహించామని రికార్డుల్లో నమోదు చేసుకున్న అధికారులు సభ్యులకు వారి బాధ్యతలపై సరైన అవగాహన కల్పించలేకపోయారు.

జిల్లాలో పరిస్థితి ఇదీ..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులను సభ్యులుగా ఎన్నుకుంటారు. పాఠశాల స్థాయిలో ఏర్పాటయ్యే యాజమాన్య కమిటీలో చైర్మన్, వైస్ చైర్మన్, ఎనిమిది మంది సభ్యులు ఉంటారు. కమిటీ కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయుడు వ్యవహరిస్తారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీపీ, మునిసిపల్ చైర్మన్ తమ విచక్షణ మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇలాంటి సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.

బహుళ ప్రయోజనాలు...

ఎస్ఎంసీల పనితీరు మెరుగుపడితే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందనే అవగాహన ప్రజలు తల్లిదండ్రుల్లో పెరుగుతుంది. ప్రధానోపాధ్యాయులలో జవాబుదారీతనం పెరుగుతుంది. ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడుతుంది.

మా హక్కులను ఆర్‌టీఐతో తెలుసుకున్నా...



విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి పాఠశాలలో ఎస్ఎంసీ కమిటీలను ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. ఎస్ఎంసీలకు సరైన అవగాహనను అధికారులు కల్పించడం లేదు. ఎస్ఎంసీ ఎన్నికల తరువాత అధికారులు ఒకసారి మాత్రం నామ మాత్రంగా శిక్షణ తరగతులు నిర్వహించి చేతులు దులుపేసుకున్నారు. మాకున్న హక్కులు, బాధ్యతల గురించి ఆర్‌టీఐ ద్వారా తెలుసుకున్నా.

- నాగభూషణం, తెలంగాణ రాష్ట్ర తల్లిదండ్రుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

ఎస్ఎంసీలు చురుగ్గా వ్యవహరించాలి....



పాఠశాల యాజమాన్య కమిటీలు తమ హక్కులను తెలుసుకోవాలి. పాఠశాల కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరిస్తూ లోపాలు సరిచేయాలి. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఎస్ఎంసీలకు ప్రణాళికాబద్ధంగా శిక్షణ ఇవ్వాలి. నామమాత్రంగా శిక్షణ ఇచ్చి చేతులు దులుపేసుకోవడం సరికాదు. ఎస్ఎంసీలకు వారి విధులు, బాధ్యతలపై అవగాహన పెంచేలా సదస్సులు నిర్వహించాలి. పాఠశాల పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం వంటివి ఎప్పటికప్పుడు ఎస్ఎంసీ సభ్యులు పర్యవేక్షిస్తే బాగుంటుంది.

- విఠల్, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

వైద్యులే లేరు.. ప్రసవాలెలా.?

- సౌకర్యాలు తక్కువ.. ప్రచారం ఎక్కువ
- బషీరాబాద్ పీహెచ్‌సీలో పెరుగుతున్న ప్రసవాల సంఖ్య
- సాధారణ చికిత్సలు, ప్రసవాలకు ఒక కాంట్రాక్టర్ వైద్యుడే దిక్కు
- రాత్రుల్లో ఆస్పత్రికి వస్తే గర్భిణులకు నరకమే
- పరిస్థితి విషమిస్తే తాండూరు జిల్లా ఆస్పత్రికి రెఫర్



బషీరాబాద్ పీహెచ్‌సీ నుంచి అంబులెన్స్‌లో గర్భిణిని తరలిస్తున్న సిబ్బంది (ఫైల్)

ఆసుపత్రి ప్రసవాలే సురక్షితమని సర్కారు దవాఖానాలను వినియోగించుకోవాలని మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు క్షేత్ర స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీనికి తోడు అమ్మఒడి పథకాన్ని ప్రారంభించి ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన శిశువులకు కేసీఆర్ కిట్లు అందించే దిశగా చర్యలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా సంబంధిత వైద్య నిపుణుల కొరతను మాత్రం సర్కారు పట్టించుకోవడం లేదు. కాన్పు కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు పరిస్థితి విషమిస్తే నైపుణ్యం లేని వైద్య సిబ్బంది చేతులెత్తేస్తున్న దుస్థితి బషీరాబాద్ పీహెచ్‌సీలో చోటు చేసుకుంటున్నాయి.

బషీరాబాద్: బషీరాబాద్ మండలం నుంచి తాండూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రి 24 కిలోమీటర్లు ఉండగా, అంబులెన్స్‌కు కనీసం అరగంటకు పైగా సమయం పడుతోంది. ఈ వ్యవధిలో పరిస్థితి విషమిస్తే కడుపులో బిడ్డతో పాటు గర్భిణికీ ప్రమాదమే. ఇలాంటి పరిస్థితినే సరిహద్దు మండలమైన బషీరాబాద్ ప్రాంత వివిధ గ్రామాల గర్భిణులు నిత్యం ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు, మారుమూల ప్రాంతం బషీరాబాద్ మండలంలో 16గ్రామ పంచాయతీలుండగా సుమారు 50 వేలకు పైగా జనాభా ఇక్కడా ఉన్నారు. ఇక్కడి ప్రాంతంలో బషీరాబాద్, నవాల్గ గ్రామాల పరిధిలో రెండు పీహెచ్‌సీలు ఉన్నాయి. కాగా బషీరాబాద్ పీహెచ్‌సీలో మాత్రమే ప్రసవాలు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా ఆయా గ్రామాల నుంచి గర్భిణులు పెద్ద సంఖ్యలో ప్రసవానికి ఇక్కడికే వస్తారు. ఇక్కడి ఆసుపత్రిలో ఒకేఒక కాంట్రాక్ట్ వైద్యులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. స్త్రీ వైద్య నిపుణురాలు (గైనకాలజిస్టు) ఇతరత్ర వైద్యులు ఎవరూ ఇక్కడ లేరు. దీంతో ప్రసవాలు సుఖావంతంగా జరిగేలా ఉంటే ఇక్కడ ఆసుపత్రిలో గర్భిణులకు కాన్పులు చేస్తున్నారు. గర్భిణుల్లో రక్తహీనత, ఇతరేత్ర ఇబ్బందికారంగా పరిస్థితులుంటే వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రి నుంచి 108 అంబులెన్స్ రప్పించి అక్కడికి రెఫర్ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితితుల్లో ఇక్కడ పూర్తి స్థాయిలో వైద్యులు లేక గర్భిణులు నరకం చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆసుపత్రి 24 గంటలు కొనసాగుతున్నా, అన్నీ సౌకర్యాలు ఉన్నప్పటికీ వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. ఒకేఒక వైద్యులు ఉండటంతో పగాలు ఆసుపత్రిలో విధులు నిర్వర్తించి ఇంటికి వెళ్లిపోతున్నారు. ఆ తరవాత ఆసుపత్రిలో నర్సు, ఒక ఏఎన్ఎం మాత్రమే విధుల్లో ఉంటూ నెట్టుకొస్తున్నారు. ఈ సమయంలో ఎవరైనా గర్భిణులు ఇక్కడి కాన్పు కోసం వస్తే వైద్య సిబ్బంది వీరికున్న నైపుణ్యంతో పరిస్థితిని చూసి చేసేదేమిలేక అంబులెన్స్‌ను పిలిపించి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. ఈ ఆస్పత్రిలో కనీసం నలుగురు వైద్యులు, ఆరుగురు స్టాఫ్ నర్సులు అవసరం. కాగా, ఒకేఒక వైద్యులు కాంట్రాక్ట్ పద్ధతిన కొనసాగుతుండగా, ఇద్దరు స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తున్నారు. ఫార్మ సిస్టు పోస్టు ఖాళీగా ఉంది. నామమాత్రంగా ఉన్న సిబ్బందితో కొంతకాలంగా ఆస్పత్రిని నెట్టుకొస్తున్నారు. ఇటీవలి కాలంలో ప్రసవాల సంఖ్య ఆస్పత్రిలో పెరగడంతో ఇక్కడి వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నాలుగు రోజుల కిందట ముగ్గురు గర్భిణులు పురిటి నొప్పులతో ఆసుపత్రికి రాగా వైద్య సిబ్బంది కొరతతో ఒకరికి కాన్పు చేసి, మరో ఇద్దరిని జిల్లా ఆసుపత్రికి పంపించాల్సి వచ్చింది. ఈ ఆస్పత్రి 24 గంటలు కొనసాగించేందుకు అవసరమైన వైద్యులను నియమించాలని పలుమార్లు వైద్య శాఖ ఉన్నతాధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందని మండలంలోని ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఇటీవల ఆసుపత్రిలో ప్రసవించిన బాలింతకు కేసీఆర్ కిట్ ఇస్తున్న వైద్యులు

వైద్యుల కొరత ఉన్నా ప్రసవాలు చేస్తున్నాం



పీహెచ్‌సీలో ప్రసవాల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ప్రస్తుతం గర్భిణుల సంఖ్య పెరిగింది. గతంలో ఒకటి రెండు ప్రసవాలు జరిగేవి. అమ్మఒడి, కేసీఆర్ కిట్‌ను ప్రభుత్వం అందజేస్తుండటంపై 24 గంటలు ఆస్పత్రిని కొనసాగిస్తుండటంపై గర్భిణుల సంఖ్య కూడా భారీగానే పెరుగుతుంది. ఆస్పత్రిలో కనీసం నలుగురు వైద్యులు, ఆరుగురు స్టాఫ్ నర్సులు ఉండాలి. ఇద్దరు స్టాఫ్‌నర్సులు ప్రస్తుతం పని చేస్తున్నారు. ఫార్మసిస్టు పోస్టు, ఇతర పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. వీలైనంత వరకు వైద్య సేవలందిస్తున్నాము. గర్భిణుల విషయంలో ప్రసవాల తేదీ సమీపిస్తే ముందస్తుగా రాత్రికి ఆస్పత్రిలో ఉండి సేవలందిస్తున్నాము. ప్రతినెలా 12 వరకు ప్రసవాలు చేస్తున్నాము.

- అరవింద్‌కుమార్‌జీ, వైద్యుడు, పీహెచ్‌సీ, బషీరాబాద్

శిథిల బడులు

- పెచ్చులూడి సీకులు తేలిన భవనాలు
- పీడిస్తున్న తరగతి గదుల కొరత
- వరండాలు, చెట్లకిందే చదువులు
- ఆందోళనలో తల్లిదండ్రులు



వరండాలో చదువుకుంటున్న విద్యార్థులు (ఇన్‌సెట్లో) పెచ్చులూడిపోయి తేలిన ఇనుప చువ్వలు

కొందుర్గు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తామని పాలకులు పదేపదే చెబుతున్నా.. కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఇలాంటి పాఠశాలల్లో పిల్లల చదువులపై వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. కొందుర్గు మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 23 ప్రాథమిక పాఠశాలలు, 8ప్రాథమికోన్నత పాఠశాలలు, రెండు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. జిల్లేడ్-చౌదరిగూడ మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 28 ప్రాథమిక, 7 ప్రాథమికోన్నత, 4 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. జిల్లేడ్ -చౌదరిగూడ మండల పరిధిలోని లాల్‌పహాడ్‌లో చౌదరిగూడ, కొందుర్గు కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. రెండు మండలాల్లోని 74 పాఠశాలల్లో 6280 మంది విద్యార్థులుండగా వారికి 169 మంది ఉపా ధ్యాయులు, 21 మంది విద్యా వాలంటీర్లు విద్యాబోధన చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా పాఠశాల భవనాలు

